




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సీఎం చంద్రబాబుతో ఈయూ రాయబారి భేటీ 7

## డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు



2

- ఆడబిడ్డలు సొంతకాళ్లపై నిలబడాలనే డ్వాక్రా స్థాపన
- మహిళలతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం
- వారి కష్టాలు చూసే దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం
- సంజీవనితో ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా
- గుంటూరులో సరస్ మేళా 2026ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

*గుంటూరులో 13 రోజుల జాతీయ స్థాయి ప్రదర్శన, సరస్-2026ను ప్రారంభించటం ఎంతో ఆనందం కలిగించింది. ఈ ప్రదర్శన మన దేశ వారసత్వం, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్‌కు తిరుగులేని నిదర్శనం. ఇది మన డ్వాక్రా, మెప్మా మద్దతుతో రూపొందిన చేతివృత్తిదారులకు గర్వకారణమైన వేదిక. వారి నైపుణ్యం, సృజనాత్మకతను ప్రతిబింబిస్తోంది. స్టాల్స్ సందర్శనలో చేతితో తయారు చేసిన ప్రతి ఉత్పత్తి వెనుక ఉన్న కృషి, కళాత్మకత నన్ను అబ్బురపరిచింది. నా సతీమణి భువనేశ్వరికి ఒక చీర కూడా కొన్నాను, ఆమెకు అది నచ్చుతుందని ఆశిస్తున్నాను!*

– సీఎం చంద్రబాబు నాయుడు





## వేగమే ఆయుధంగా!

- తండ్రికి తగ్గ తనయుడు
- ఏపీ అభివృద్ధికి పవర్ హౌస్
- మంత్రి లోకేష్‌పై 'ది వీక్' ప్రశంసలు 6
- కవర్ పేజీ ఫొటోతో ప్రత్యేక కథనం

## అమరావతికి అపజయం ఉండదు



- మన సంస్కృతి, సంప్రదాయాలే మన గుర్తింపు
- భవిష్యత్తు పర్యాటక రంగానిదే
- ఆచారాలను, సంస్కృతిని కాపాడుకోవాలి
- తెలుగుజాతి ఔన్నత్యాన్ని నిలబెట్టేందుకే ఈ ఉత్సవాలు
- సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ఆవకాయ్ - అమరావతి ఫెస్టివల్ ప్రారంభించిన సీఎం

4

## పర్యాటక రంగంలో అపార అవకాశాలు

- అందిపుచ్చుకుంటే అభివృద్ధిలో దూసుకెళతాం
- జల రవాణాపై కార్యాచరణ రూపొందించాలి
- జగన్ హయాంలోనే ఆగిన రాయలసీమ లిఫ్ట్
- నేడు మనపై తప్పుడు ప్రచారం
- మంత్రులతో సీఎం చంద్రబాబు

7

## రూ.200 కోట్లతో ఐదేళ్లలో 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ సెంటర్లు



- ఏపీ లాజిస్టిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- 'జల్ జీవన్' రూ. 5 వేల కోట్ల రుణానికి ప్రభుత్వ హామీ
- విద్యుత్ ఛార్జీల ట్రూ అప్ భారం భరించేందుకు ఆమోదం
- సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఓకే
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం నిర్ణయాల

5

## రాయచోటి అభివృద్ధి బాధ్యత నాది



- ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి చర్యలు
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం
- మంత్రి మండిపల్లికి సీఎం చంద్రబాబు హామీ

2

## జగన్ ఎంతగా అడ్డుపడ్డా.. అమరావతి ఆగదు

- రివర్ బేసిన్‌కి, రివర్ బెడ్‌కి తేడా తెలియకుండా పిచ్చి మాటలు
- ల్యాండ్ పూలింగ్ సమయంలో రైతుల్లో భయం కలిగించేలా జగన్ తీరు
- రాజధానిపై మిడిమిడి జ్ఞానంతో మతిలేని విమర్శలు
- అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రంతో సీఎం చంద్రబాబు చర్చలు
- రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి అభివృద్ధి
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

7

## మనందరిదీ ఒకే మాట.. ఒకే బాట

- వచ్చే ఎన్నికల్లో గెలిచి చరిత్ర తిరగరాయాలి
- చంద్రబాబు ఒక్కరే మన నాయకుడు
- నాతో సహా మిగతావారంతా సైనికులే
- ముున్ముందు మరింత స్పీడ్ పెంచుతాం
- అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దాం
- పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం



6

**మలి విడత ల్యాండ్ పూలింగ్‌కు.. రైతుల నుంచి అనూహ్య స్పందన**

చైతన్యరథం

# డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు

- ఆడబిడ్డలు సొంతకాళ్లపై నిలబడాలనే డ్వాక్రా స్థాపన
- మహిళలతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం
- వారి కష్టాలు చూసే దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం
- సంజీవనితో ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా
- గుంటూరులో సరస్ మేళా 2026ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు




గుంటూరు (చైతన్యరథం): మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను స్థాపించిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సీఎం చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. గుంటూరులో సరస్ (సేల్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) మేళా - 2026ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... డ్వాక్రా సంఘాలను చూస్తే తనకు ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై సొంతగా నిలబడాలనే ఉద్దేశంతో నేను 30 ఏళ్ల క్రితం డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చాను. ఆనాడు డ్వాక్రా మహిళలు మీటింగుల కోసం బయటకు వస్తే ఎంతోమంది ఎగతాళి చేశారు. కానీ నేడు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా దేశంలోనే రికార్డు సృష్టించాయి. డ్వాక్రా, మెప్మా సంఘాలు నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. రాష్ట్రంలో కోటీ 13లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ.26వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. 2024-25లో డ్వాక్రా సంఘాలు రూ.46,590 కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలోనూ ఏర్పాటు చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను అభినందిస్తున్నాను. ఈ ఎక్స్‌పోను చూస్తుంటే మినీ ఇండియాను తలపిస్తోంది. అంతటా పండుగ వాతావరణం నెలకొంది. సరస్ మేళా సంప్రదాయ హస్తకళలు, హ్యాండ్లూమ్స్, స్థానిక ఆహార ఉత్పత్తులకు బ్రాండింగ్ తీసుకురావడంతోపాటు మార్కెట్ లింకేజీ సదుపాయాన్ని కల్పిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

## ఆడబిడ్డలతో ప్రత్యేక అనుబంధం

ఆడబిడ్డలతో తెలుగుదేశం పార్టీ అనుబంధం ఈ నాటికి కాదు. ఆనాడు ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు.



మహిళల కోసం తిరుపతిలో పద్మావతీ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. నేను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళకు ఆర్థిక భరోసా కల్పించాను. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 89 లక్షలమంది, మెప్మా సంఘాల్లో 24 లక్షల మంది సభ్యులున్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకులు మరిన్ని రుణాలు ఇస్తాయని నేను చెప్పిన మాటను పొదుపు మహిళలు తూచా తప్పకుండా పాటించి ఆర్థిక ప్రగతి సాధించారు. 2024-25లో రూ.46 వేల 590 కోట్ల రూపాయి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. నేనిచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది దేశ విదేశాల్లో ఆర్థికంగా ఉన్నతంగా స్థిరపడ్డారు. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 93 వేలమంది మైక్రో, ఎంఎస్‌ఎంఈ ఎంట్రప్రెన్యూర్లు అయ్యారు. డ్వాక్రా మహిళలు విదేశాలు కూడా వెళ్లి ఎంతోమందికి ట్రైనింగ్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలను మరింత సమర్థవంతంగా తయారుచేసే బాధ్యత నాదని సీఎం చంద్రబాబు అన్నారు.

## ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదు

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదు. ప్రజా సేవకుడు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోంది. తల్లికి వందనం కింద ఏడాదికి రూ.10,090 కోట్లు 67లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేస్తున్నాం. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం స్త్రీ శక్తి పథకం తీసుకువచ్చాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అంది స్తున్నాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. సంజీవని కార్యక్రమం ద్వారా ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాం. పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అంతకుముందు స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రుణంగా రూ.1,375 కోట్ల చెక్కును సీఎం అందించారు. సెర్ప్ నుంచి రూ.2171 కోట్లను పొదుపు సంఘాలకు రుణంగా అందించారు. చేనేత వస్త్ర స్టాళ్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి తన సతీమణి భువనేశ్వరికి చీరను కొనుగోలు చేశారు. భర్తకు ఆరోగ్యం బాగోలేదని తనదృష్టికి తీసుకొచ్చిన పొదుపు మహిళకు సీఎం సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేశారు.







# రాయచోటి అభివృద్ధి బాధ్యత నాది


- ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి చర్యలు
- ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం
- మంత్రి మండిపల్లికి సీఎం చంద్రబాబు హామీ

అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి అభివృద్ధి బాధ్యత తనదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబును రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయచోటిలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి చేపట్టేందుకు అవసర మైన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు రాయచోటిని సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. అలాగే రాయచోటి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టిసారించాలని మంత్రి కోరారు. మంత్రి వినతికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని, అవసరమైన సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాయచోటి అభివృద్ధివిషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు.



చైతన్యరథం







# సరస్ మేళాలో సీఎం చంద్రబాబు

గుంటూరులో సేల్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ మేళా (సరస్)- 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మాడుగుల హల్వా విక్రయించే స్టాల్ వద్దకు వెళ్లి నిర్వాహకురాలితో మాట్లాడి, హల్వాను రుచి చూశారు. అనంతరం కోకోతో తయారు చేసిన ఉత్పత్తులు, చేనేత వస్త్ర స్టాళ్లను పరిశీలించారు. తన సతీమణి భువనేశ్వరికి చీరను కొనుగోలు చేశారు. కుండలు తయారీ స్టాల్ వద్దకు వెళ్లగా.. తన భర్తకు ఆరోగ్యం బాగోలేదని స్టాల్ నిర్వహకురాలు సమస్యలు విన్నవించుకున్నారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు సీఎం చంద్రబాబు మంజూరు చేశారు.























# అమరావతికి అపజయం ఉండదు

- మన సంస్కృతి, సంప్రదాయాలే మన గుర్తింపు
- భవిష్యత్తు పర్యాటక రంగానిదే
- ఆచారాలను, సంస్కృతిని కాపాడుకోవాలి
- తెలుగుజాతి ఔన్నత్యాన్ని నిలబెట్టేందుకే ఈ ఉత్సవాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- ఆవకాయ్ - అమరావతి ఫెస్టివల్ ప్రారంభించిన సీఎం



విజయవాడ (చైతన్యరథం): దేవతల రాజధాని అమరావతికి అపజయం అనేదే ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. రానున్న రోజుల్లో పర్యాటకం గేమ్ ఛేంజర్‌గా మారుతుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలతోనే మనకు గుర్తింపు అని ఉద్బోధించారు. విజయవాడ కృష్ణాతీరంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఆవకాయ్ – అమరావతి ఉత్సవాలను గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఆవకాయ ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. కృష్ణా నదీతీరానికి ఓ వైపు కనకదుర్గ ఆలయం వెలుగులీనుతుండగా, మరోవైపు ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరుస్తోంది. తెలుగు సినిమా వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ఆవకాయ ఫెస్టివల్ నిర్వహించుకుంటున్నాం. ఆవకాయ్ అనగానే గుర్తొచ్చేది ఆంధ్రప్రదేశ్. అది మన సాంప్రదాయం.. సాంస్కృతిక వైభవం. నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగ, గోదావరి జిల్లాల్లో కోడి పందేలు ఇలా వరుస సంబరాలు జరుగుతున్నాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పేలా కార్యక్రమాలను నిర్వహించుకోవాలి. తెలుగు వారసత్వాన్ని గుర్తు చేసుకుంటూ ముందుకెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

## సంస్కృతిని కాపాడుకోవాలి

ఆహారం అంటే ప్రపంచంలో గుర్తొచ్చేది ఇండియానే... ఇండియాలో గుర్తొచ్చేది కమ్మనైన ఆంధ్రా వంటకాలే. ఎక్కడ హెూటళ్లు నిర్వహించినా ఏపీ వాళ్లే ఉంటారు.. షెఫ్‌లు ఏపీ వాళ్లే ఉంటారు. ప్రపంచానికి ఆతిధ్యమిచ్చే పరిస్థితి మన ఏపీకి వస్తుందనడంలో అతిశయోక్తి లేదు. గత పాలనలో పండుగలు లేవు ఉత్సవాలు లేవు. అసలు హాయిగా స్వేచ్ఛగా నవ్వుకున్న సందర్భమూ లేదు. కూటమి వచ్చాకే విజయవాడ దసరా ఉత్సవాలు జరిగాయి. దసరా అంటే గతంలో మైసూర్, కోల్‌కతా మాత్రమే గుర్తొచ్చేవి, ఇప్పుడు విజయవాడ పేరు కూడా గుర్తొచ్చేలా చేశారు. ఒక్కో రాష్ట్రానికి ఒక సంస్కృతి ఉంటుంది. తమిళనాడులో జల్లికట్టు ఉంటుంది. చిత్తూరు జిల్లాలో కూడా జల్లికట్టు జరుపుకుంటారు. ఆచారాలను, సంస్కృతిని కాపాడుకోవాలి. వాటిని మర్చిపోతే మన చరిత్ర మనమే మర్చిపోయినట్లు అవుతుంది. తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవాలనే బాధ్యతతో ఇవన్నీ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ఎక్కడున్నా నెంబర్ వన్‌గానే..

ఈ ఉత్సవ్ లో భాగంగా సంస్కృతీ, సాహిత్యం, సినిమాల గురించి మాట్లాడుకుంటున్నాం. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే కృష్ణా, గోదావరి పుష్కరాలు రావటం నా అదృష్టం. ప్రకృతిని, నదులను పూజిస్తాం కాబట్టే 12 ఏళ్ల క్రితం కృష్ణమ్మకు హారతి కార్యక్రమాన్ని ప్రారంభించాం. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీ వల్ల ఈ ప్రాంతంలో పుష్కలంగా పంటలు పండి అన్ని విధాలా అభివృద్ధి జరిగింది. తెలుగుకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అంతా కలిసి మెలసి ఉండటం మన సంస్కృతిలో భాగం. తెలుగు జాతి అంటేనే ఆతిథ్యం, మంచితనం, నైపుణ్యం, విలువలు, సామర్థ్యం. అందుకే తెలుగువారు ఎక్కడున్నా నెంబర్ వన్‌గా ఉంటారు. ఆంధ్రాప్రెన్యూర్స్ గా ఈ ప్రాంతం వాళ్లు మంచి పేరు తెచ్చుకున్నారని సీఎం చంద్రబాబు చెప్పారు.

## తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్

క్రియేటివ్ నెస్‌కు చిరునామాగా తెలుగు సినిమా ఉంది. భక్త ప్రహ్లాద నుంచి బాహుబలి వరకూ విజయాలు సాధించారు. తెలుగు వారు ఉన్నంత వరకూ వారి గుండెల్లో ఎన్టీఆర్ ఉంటారు. ఏఎన్ఆర్, కృష్ణ, శోభన్ బాబు, ఎస్వీఆర్, చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,బాలయ్య ఈప్రాంతం వారే. బాలివుడ్, కోలివుడ్, హాలీవుడ్ ఇలా ఎన్ని ఉన్నా తెలుగు హీరోలు ప్రత్యేకమే. సినిమాలకు మనవాళ్లు వన్నె తెచ్చారు. సంస్కృతి, సాహిత్యం సినిమా తెలుగు ప్రజల బలంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## భవిష్యత్తు పర్యాటకానిదే

అన్ని ఇజాలనూ మించి టూరిజం అతిపెద్ద ఆర్థిక వనరుగా మారింది. పర్యాటకం అభివృద్ధి చెందాలంటే ఆతిథ్యం ఇచ్చే మనస్తత్వం ఉండాలి. వచ్చే పదేళ్లలో ఏపీలో 50వేల నుంచి 1 లక్ష రూమ్‌లు ఆతిథ్యరంగానికి అందుబాటులోకి తీసుకువస్తాం. గోవా బీచ్ గురించి మాట్లాడుకునే వారు త్వరలో సూర్యలంక బీచ్ అందాల గురించి చెప్పుకునే పరిస్థితి వస్తుంది. పోలవరంలో పాపికొండలు, ఫ్లెమింగో ఉత్సవాలు, గండికోట, అరకు ఉత్సవాలు నిర్వహిస్తాం. మన అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా మారుతుంది. ఏపీ ట్రావెల్ మార్ట్ ఈవెంట్ పేరుతో 9 జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ చేపడతాం. భద్రత, శుభ్రత ఉంటేనే పర్యాటకులు ఆకర్షితులు అవుతారు. మోసాలు జరిగే ప్రాంతాలకు ఎవరూవెళ్లరు. శ్రీ వేంకటేశ్వర స్వామి నెలవైన తిరుమల మన రాష్ట్రంలో ఉండటం మన అదృష్టంగా ముఖ్యమంత్రి అభివర్ణించారు.

## బెస్ట్ డైనమిక్ సిటీగా అమరావతి

అమరావతికి అపజయం అనే మాటే లేదు. శక్తివంతమైన రాష్ట్రంగా ముందుకెళ్తాం. క్రియేటివ్ ఎకానమీలో ముందుకెళ్లేలా పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం. సంక్రాంతి అనగానే పల్లెలకు వెళ్తూ సంప్రదాయంగా వేడుకలు నిర్వహించుకుంటాం. సంక్రాంతికి అంతా జన్మభూమితోనూ,జన్మనిచ్చిన వారితో మమేకం కావాలని పిలుపునిస్తున్నాను.ఆవకాయ ఒక్కటే హాట్ కాదు, ఏపీ చాలా రిచ్ ఫుడ్ అందిస్తుంది. ఆహారంలో ఆతిథ్యంలో,పరిశ్రమలో ఏపీని మించినవారు ఎవరూలేరు. దేశానికివచ్చిన పెట్టుబడుల్లో 25శాతానికి పైగా ఏపీకే వచ్చాయని బ్యాంక్ ఆఫ్‌బరోడా నివేదికఇచ్చింది.పీపీపీ విధానంలో కేంద్రంచేపట్టే ప్రాజెక్ట్‌ల్లో 30శాతం ప్రాజెక్టులను ఏపీలోనూ,మిగతా 70దేశంలోని ఇతర ప్రాంతాల్లో చేపడుతోంది. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ. విజయవాడ, గుంటూరు, మంగళగిరి అమరావతిలో భాగమైపోతాయి. ఎవరు ఏవిధంగా బాధపడినా అమరావతి ప్రపంచంలో బెస్ట్ డైనమిక్ సిటీ అవుతుంది.









# రూ.200 కోట్లతో ఐదేళ్లలో 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ సెంటర్లు

- ఏపీ లాజిస్టిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- 'జల్ జీవన్' రూ. 5 వేల కోట్ల రుణానికి ప్రభుత్వ హామీ
- విద్యుత్ ఛార్జీల ట్రూ అప్ భారం భరించేందుకు ఆమోదం
- సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఓకే
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం నిర్ణయాలు



అమరావతి (చైతన్యరథం): ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో దాదాపు 35కు పైగా అజెండా అంశాలపై చర్చించింది. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఇటీవల జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రులు పచ్చజెండా ఊపారు. వివిధ సంస్థల భూ కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సంప్రదాయేతర ఇంధన, విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. సీఆర్డీయే అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రిమండలి ఓకే చెప్పింది. గత ప్రభుత్వం వేధింపుల కారణంగా మృతి చెందిన డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఆదుకునేలా క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు అభివృద్ధి, సంక్షమ పథకాలను సమర్థ అమలు కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రివర్గం వీటికి ఆమోదముద్ర వేసింది.

## 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ సెంటర్లు

ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ ప్రతిపాదించిన క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ పథకానికి ఆమోదం తెలిపింది. రూ.200 కోట్ల మొత్తం బడ్జెట్ కేటాయింపుతో రాష్ట్రంలో వచ్చే ఐదు సంవత్సరాల్లో కనీసం 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తద్వారా సుమారు 7,500 మందికి ప్రత్యక్ష ఉపాధిని అందిస్తుంది. కొత్తగా ప్రారంభించిన 175 ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఈ క్లస్టర్లకు ప్రాధాన్యత ఇస్తారు. వీటితో పాటు పరిశ్రమలు, ఇంధన శాఖల్లో పలు సంస్థలకు ప్రోత్సాహకాలు ప్రకటన సహా రాయితీలు, ఇస్తూ తీర్మానించింది. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం అమలు కోసం నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్.. ఏపీ జల్ జీవన్ వాటర్ సప్లై కార్పొరేషన్‌కు మంజూరు చేసిన రూ.5 వేల కోట్ల రుణానికి ప్రభుత్వ హామీ ఇవ్వడానికి ఆమోదం తెలిపింది.

కార్పొరేషన్ వనరుల సమీకరణ పరిమితిను రూ.10 వేల కోట్ల నుంచి రూ.12 వేల కోట్లకు పెంచడానికి అనుమతి ఇచ్చింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలు, పట్టణ స్థానిక సంస్థలు మరియు పరిశ్రమలకు శుద్ధి చేసిన తాగునీటి అందుబాటు మెరుగుపడనున్నట్లు మంత్రి వర్గం తెలిపింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వేధింపులకు బలైన డాక్టర్ సుధాకర్ కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ప్రస్తుతం సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయన కుమారుడు కె. లలిత్ ప్రసాద్‌కు పదోన్నతి కల్పించాలని నిర్ణయించారు.

బార్లపై అదనంగా విధిస్తున్న అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్నును ఉపసంహరించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 2024–25 విద్యా సంవత్సరానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి పదో తరగతుల విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌ల సేకరణ, సరఫరాకు మొత్తం రూ.944.53 కోట్ల చెల్లింపులకు పరిపాలనా ఆమోదానికి అంగీకారం తెలిపింది. గత ప్రభుత్వ కొనుగోలు ఆర్డర్‌లకు ఆర్థిక సమ్మతి లేకుండా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపు కల్పన జరగ్గా దీన్ని ఆమోదించింది. ఎస్సీలకు ఆర్థిక సహాయ పథకాలు, ఇతర సంక్షమ మానిఫెస్టో పథకాలు, వాగ్దానాలను ఎస్సీ లబ్ధిదారులకు అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి రూ.1,500 కోట్ల రుణ మొత్తాన్ని మంజూరు చేయడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.



రాజధాని అమరావతిలో "ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణం, ఎక్స్‌టర్నల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్, ఇంటర్నల్ రోడ్లతో సహా" పనికి రూ.165.33 కోట్ల మొత్తానికి పరిపాలనా ఆమోదం కల్పించడానికి అనుమతి ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆమోదించిన మొత్తాన్ని డిస్కామ్‌లకు ఆరు నెలవారీ వాయిదాలలో తిరిగి చెల్లించడం ద్వారా ట్రూ అప్ భారాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మునిసిపల్ కార్పొరేషన్ పరిమితులకు చుట్టూ 5 కి.మీ. పరిధి బెల్ట్‌లో, నిర్దేశిత పర్యాటక కేంద్రాలలో 3–స్టార్, అంతకంటే ఎక్కువ స్థాయి హోటళ్లలో మైక్రోబ్రూవరీలను అనుమతించడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

శ్రీకాకుళం జిల్లా టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం కోటబొమ్మాళిలో 2026–27 విద్యా సంవత్సరం నుంచి కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. కుష్టు వ్యాధి ప్రభావితులైన ప్రజల పట్ల వివక్షను నివారించడానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ యాక్ట్‌ను సవరణ చేయడానికి ఆమోదం తెలిపింది. ముసాయిదా బిల్లును రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడానికి అనుమతి ఇచ్చింది.






## గుంటూరులో సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

సరస్ మేళా– 2026ను ప్రారంభించేందుకు గురువారం గుంటూరు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం లభించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నేతలు సీఎంకు సాదరంగా ఆహ్వానం పలికారు.

# మనందరిదీ ఒకే మాట.. ఒకే బాట

- వచ్చే ఎన్నికల్లో గెలిచి చరిత్ర తిరగరాయాలి
- చంద్రబాబు ఒక్కరే మన నాయకుడు
- నాతో సహా మిగతావారంతా సైనికులే
- మున్ముందు మరింత స్పీడ్ పెంచుతాం
- అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దాం
- పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం



ఉండవల్లి (చైతన్యరథం): పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా ఈ రోజు మనం ఇక్కడ కూర్చున్నామంటే కారణం తెలుగుదేశం పార్టీ.. మనందరిదీ సింగిల్ లైన్, సింగిల్ అజెండా కావాలి.. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఒక్కరే మన నాయకుడు.. మిగతావారంతా సైనికులే.. నేను కూడా తెలుగుదేశం పార్టీకి సైనికుడినే అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఉండవల్లి నివాసంలో నూతనంగా నియమించిన పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు జోనల్ కోఆర్డినేటర్లతో మంత్రి లోకేష్ గురువారం సమావేశం అయ్యారు. నూతనంగా ఎన్నికైన పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ప్రతిఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలన్నారు. పార్టీనే నెం.1. సమస్యలు ఏమైనా ఉంటే బాధ్యత తీసుకుని పరిష్కారానికి కృషిచేయాలి.అందరికీ నేను అందబాటులో ఉంటాను. ఇంఛార్జ్ మంత్రులు, శాసనసభ్యులు, జోనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకోవాలి. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్, కార్యకర్తల సమావేశాలు నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉంది. జిల్లా స్థాయి నుంచి క్లస్టర్, యూనిట్, బూత్, అనుబంధ సంఘాలతో సహా అన్ని కమిటీలను పూర్తిచేయాలి. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు, మండల అధ్యక్షులతో కేలండర్ ప్రకారం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు.

## చరిత్ర తిరగరాయాలి

1999లో మాత్రమే మనం రెండోసారి గెలిచాం. ఆ చరిత్ర తిరగరాయాల్సిన బాధ్యత మనపై ఉంది. సొంతిల్లు కంటే కిరాయి ఇల్లుపై దృష్టి పెడుతున్నాం. దీనికి ఫుల్‌స్టాప్ పడాలి.పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలి.ఆయానేతల పనితీరుపై మూడు నెలలకోసారి సమీక్షిస్తాం. ఇది స్టేట్ కమిటీకి కూడా వర్తిస్తుంది. మనం తీసుకునే 10నిర్ణయాల్లో 3తప్పులు ఉంటాయి. వాటిని సరిచేసుకుని ముందుకు వెళ్లాలి. మిమ్మల్ని నియమించింది చంద్రబాబు. ఆవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## ఉత్తమ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు

పార్టీ అనేది వ్యవస్థ. వ్యక్తులపై ఆధారపడకూడదు. ప్రతిఒక్కరు సాంకేతికతపై కూడా అవగాహన పెంచుకోవాలి. మై టీడీపీ యాప్ ద్వారా డైరెక్షన్ ఇస్తాం. వాటిని తూచా తప్పకుండా అమలుచేయాలి. ఉత్తమ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చాం. అందరినీ గౌరవిస్తాం. పనిచేసే వారిని గుర్తిస్తాం. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను అమలుచేస్తే అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించవచ్చు.ఇందుకు మంగళగిరి ఉదాహరణ. డీఆర్సీ సమావేశం నిర్వహించే ముందు ఇంఛార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుని జిల్లాలో పాలనాపరమైన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి లోకేష్ సూచించారు.

## అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దాం

మున్ముందు స్పీడ్ పెంచుతాం. పార్టీ కోసం ఫుల్‌టైం కేటాయిస్తాను. అందరం కలిసి పార్టీని బలోపేతం చేద్దాం. పార్టీ మిమ్మల్ని గుర్తిస్తుంది. చంద్రబాబునాయుడు కూడా పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలిస్తున్నారు. కూటమి పార్టీలతోనూ సమన్వయం చేసుకోవాలి. నెలకోసారి కూటమి పార్టీ నేతలతో సమావేశం కావాలి. 15ఏళ్ల పాటు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాపైనా దృష్టిసారించాలి. వచ్చే ఏడాది సభ్యత్వ కార్యక్రమం చేపడతాం. అందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి లోకేష్ చెప్పారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబునాయుడు కార్యకర్తలను స్వయంగా కలిసి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. జగన్‌రెడ్డి ఏనాడూ కార్యకర్తలను పట్టించుకోలేదు.పరదాలు కట్టుకుని తిరిగారు. మనం అందరం కుటుంబ సభ్యులం. మీరన్నా నన్ను కన్విన్స్ చేయాలి. లేదా నేనైనా మిమ్మల్ని కన్విన్స్ చేయాలి. ఒక్కసారి పార్టీ నిర్ణయంతీసుకున్న తర్వాత అందరూ తూచా తప్పకుండా పాటించాలి. పార్టీ కార్యాలయాల నిర్మాణంపై దృష్టి పెట్టాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతోపాటు జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేగమే ఆయుధం!

- తండ్రికి తగ్గ తనయుడు
- ఏపీ అభివృద్ధికి పవర్ హౌస్
- మంత్రి లోకేష్‌పై 'ది వీక్' ప్రశంసలు
- కవర్ పేజీ ఫొటోతో ప్రత్యేక కథనం


అమరావతి(చైతన్యరథం): తండ్రికి తగ్గ తనయుడిగా, రాష్ట్రానికి దిక్సూచిగా.. ఆంధ్రప్రదేశ్ యువత కలలకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఒక కొత్త ఆలంబనగా మారారు. మంత్రి లోకేష్ పనితీరుపై జాతీయ స్థాయి ప్రముఖ వార పత్రిక ది వీక్ ప్రశంసల జల్లు కురిపించింది. తన తాజా సంచికలో లోకేష్ ఫొటోను కవర్ పేజీపై ప్రచురిస్తూ.. ఆయన పాలనా శైలిలోని వేగాన్ని, పనుల అమలు తీరును ప్రత్యేకంగా విశ్లేషించింది. కేవలం వాగ్దానాలకే పరిమితం కాకుండా, నిర్దేశిత కాలపరిమితిలో ఫలితాలను సాధించడమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారని, ఏపీ అభివృద్ధిలో ఆయన ఒక పవర్‌హౌస్‌లా మారారని ప్రశంసించింది.

లోకేష్ అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ది వీక్ ప్రశంసించింది. గతంలో పరిశ్రమల స్థాపనకు నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు లోకేష్ పర్యవేక్షణలో అనుమతుల ప్రక్రియ అత్యంత వేగంగా సాగుతోందని పేర్కొంది. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో ఆయన చూపుతున్న చొరవ, ఇన్వెస్టర్లతో నేరుగా చర్చలు జరిపి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే తీరు ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మారుస్తోందని విశ్లేషించింది.

రాజకీయ వారసుడిగా అడుగుపెట్టినప్పటికీ, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును లోకేష్ సంపాదించుకున్నారని ది వీక్ అభిప్రాయపడింది. కార్నెగీ మెలన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో శిక్షణ వల్ల వచ్చిన సామర్థ్యం, నైపుణ్యాలను క్షేత్రస్థాయి పాలనలో అమలు చేస్తూ, ఐటీ, విద్యా రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ప్రశంసించింది. ముఖ్యంగా యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఆయన చేస్తున్న కృషి, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించింది.

తండ్రి చంద్రబాబు నాయుడు అనుభవం, విజన్‌కు లోకేష్ వేగం తోడవ్వడం రాష్ట్రానికి పెద్ద ప్లస్ పాయింట్‌గా దివీక్ అంచనా వేసింది. తండ్రి చంద్రబాబు నాయుడు..హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా మార్చిన స్ఫూర్తితో,లోకేష్ ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఇండస్ట్రియల్ పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దుతున్నారు. రాజకీయ విమర్శలకు తన పనితీరుతోనే సమాధానం చెబుతూ, 2047 నాటికి ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో నారా సాగిస్తున్న ప్రయాణం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని ది వీక్ స్పష్టంచేసింది.రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల సృష్టికి కేంద్రబిందువుగా మారిన లోకేష్‌ను మ్యాగజైన్ 'చీఫ్ జాబ్ క్రియేటర్'గా అభివర్ణించింది.

నేను కేవలం మంత్రిని కాదు, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే చీఫ్ జాబ్ క్రియేటర్‌గా గుర్తింపు పొందాలనుకుంటున్నాను.. అన్న లోకేష్ ఆశయం ఈ కవర్‌పై స్పష్టంగా కనిపిస్తోంది.



# పర్యాటక రంగంలో అపార అవకాశాలు



- అందిపుచ్చుకుంటే అభివృద్ధిలో దూసుకెళతాం
- జల రవాణాపై కార్యాచరణ రూపొందించాలి
- జగన్ హయాంలోనే ఆగిన రాయలసీమ లిఫ్ట్
- నేడు మనపై తప్పుడు ప్రచారం
- మంత్రులతో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిశాక రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. అన్ని తీర ప్రాంత జిల్లాల్లో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ.4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ.4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.

సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారులు సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సీఎం వివరించారు.

## సీఎం చంద్రబాబుతో ఈయూ రాయబారి భేటీ



అమరావతి (చైతన్యరథం): విజయవాడలో పర్యాటకశాఖ నిర్వహిస్తున్న అవకాయ్ ఫెస్టివల్‌కు హాజరైన హెర్వే డెల్ఫీ అనంతరం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి స్పందించారు. హెర్వే డెల్ఫీని కలవడం ఆనందంగా ఉంది. వ్యూహాత్మక వాణిజ్యం, క్లీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల్లో ఈయూ-ఆంధ్రప్రదేశ్ సహకారం ద్వారా ఈయూ-భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడం గురించి మేము చర్చించాం. బ్లూ వ్యాలీ ఇనిషియేటివ్, సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ విజన్ - 2029 పురోగతి, రాష్ట్రానికి సంబంధించిన కీలకాంశాలు, పారిశ్రామిక కారిడార్ల గురించి కూడా తాము చర్చించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# జగన్ ఎంతగా అడ్డుపడ్డా.. అమరావతి ఆగదు

- రివర్ బేసిన్‌కి, రివర్ బెడ్‌కి తేడా తెలియకుండా పిచ్చి మాటలు
- ల్యాండ్ పూలింగ్ సమయంలో రైతుల్లో భయం కలిగించేలా జగన్ తీరు
- రాజధానిపై మిడిమిడి జ్ఞానంతో మతిలేని విమర్శలు
- అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రంతో సీఎం చంద్రబాబు చర్చలు
- రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి అభివృద్ధి
- మంత్రి నారాయణ స్పష్టీకరణ




అమరావతి(చైతన్యరథం): జగన్ ఎన్ని కుట్రలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి విస్తరణ కోసం ల్యాండ్ పూలింగ్ ప్రారంభమైన వేళ మాజీ సీఎం జగన్ మోహనరెడ్డి విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను భయపెట్టేలా అమరావతిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడుతూ అమరావతిపై జగన్‌చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. అసలు అమరావతిని నదిలో ఎక్కడ కడుతున్నామని ప్రశ్నించారు.నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలి. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను అర్థం చేసుకుని మాట్లాడాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పు. జగన్ ముందుగా రివర్ బేసిన్‌కి, రివర్ బెడ్‌కి తేడా తెలుసుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాన నగరాలన్నీ చాలా వరకూ నదీ తీరంలోనే వెలిసాయన్న మంత్రి... చెన్నై, కోల్‌కతాతో పాటు సింగపూర్ కూడా నదీ తీరంలోనే ఉందని స్పష్టత ఇచ్చారు. రాజధానిపై జగన్ మిడిమిడి జ్ఞానంతో ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నది వెడల్పు ఎంత ఉంది... నదీ ప్రవాహం ఎంత... కరకట్ట ఎంత ఉండాలి అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని అమరావతి నిర్మాణం చేస్తున్నామన్నారు. కరకట్ట వెడల్పుపైనా ఇరిగేషన్ అధికారులతో నిత్యం సంప్రదింపులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పట్టా భూములు నదీ గర్భంలో ఎక్కడా లేవని స్పష్టం చేసారు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోం దన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారు.

అమరావతిలో ఉన్న గ్రామాల్లో రోడ్లు, నీళ్లు అన్నీ ఉన్నాయన్నారు. విజయవాడ, మంగళగిరి వెళ్లేందుకు సీడ్ యాక్సిస్ రోడ్డు, వెస్ట్ బైపాస్ రోడ్లు కూడా సిద్ధమయ్యాయని మంత్రి నారాయణ చెప్పారు. అపోహలు సృష్టిస్తూ ప్రజలను జగన్ తప్పుదోవ పస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున రైతులు ముందుకు వస్తుండటంతో దాన్ని ఎలాగైనా ఆపేయాలని జగన్ విషపచారం చేస్తున్నారని మండిపడ్డారు..

అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అమరావతి రైతులు పడిన ఇబ్బందులను కేంద్ర పెద్దలకు సీఎం వివరిస్తున్నారని తెలిపారు... స్వయంగా ప్రధానిని కలిసి విన్నవించడంతో పాటు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి అమఅరావతికి చట్టబద్ధత కల్పించాలని సీఎం చంద్రబాబు కోరినట్లు మంత్రి నారాయణ తెలిపారు..

రాష్ట్రానికి రాజధాని అనేది ఉండాలని... సీఎం ఎక్కడ కూర్చుంటే అక్కడ రాజధాని ఎలా అయిపోతుందని జగన్‌కు మంత్రి నారాయణ కౌంటర్ వేసారు. ఇవాళ శ్రీకాకుళం వెళ్తే అదే రాజధాని అని... రేపు ఇంకో ప్రాంతం వెళ్తే అది రాజధాని అయిపోతుందా అని ఎద్దేవా చేసారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయి. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం.. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు.

వర్షాల సీజన్‌లో పనులు కొంత ఆలస్యం అయ్యాయని...ప్రస్తుతం అమరావతి పనులు ఎంతో వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ స్పష్టం చేసారు. ల్యాండ్ పూలింగ్‌కు ముందుకొస్తున్న రైతు సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి అభివృద్ధి చేసి తీరుతామని మరోసారి మంత్రి నారాయణ స్పష్టం చేసారు.

# ఆవకాయ ఫెస్టివల్ విజయవంతం కావాలి

- దేశంలో ఏపీ ప్రభావవంతమైన రాష్ట్రం
- కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం
- యూరోపియన్ యూనియన్ రాయబారి హెర్వే డెల్ఫీ
- అవకాయ్ ఫెస్టివల్‌కు హాజరైన డెల్ఫీ



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో జరుగుతున్న ఆవకాయ ఫెస్టివల్‌లో పాల్గొనటం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని మన దేశంలో యూరోపియన్ యూనియన్ రాయబారి హెర్వే డెల్ఫీ అన్నారు. కృష్ణాతీరంలో పర్యాటకశాఖ నిర్వహిస్తున్న అవకాయ్ ఫెస్టివల్‌కు గురువారం హాజరైన ఆయన మాట్లాడుతూ సంప్రదాయం, సంస్కృతిని మేళవిస్తూ అంతా కలిసి నిర్వహిస్తున్న ఆవకాయ ఫెస్టివల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలుగు సంప్రదాయ వంటకంగా ఆవకాయది విశేషమైన రుచి. కొత్త రాజధాని నగరం అమరావతి అభివృద్ధి చెందాలి. ఆంధ్రప్రదేశ్ భారత్‌లో ఓ ప్రభావంతమైన రాష్ట్రం. వ్యవసాయంలో, నైపుణ్యంలో, ఆర్థికవృద్ధిలో పెట్టుబడులతో ఏపీ లీడింగ్ స్టేట్‌గా ఉంది. దేశీ పెట్టుబడులను ఏపీ పెద్ద ఎత్తున ఆకర్షిస్తోంది. ఈ డైనమిజం యూరోపియన్ యూనియన్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇండియా – ఈయూ సమ్మిట్ ఢిల్లీలో జరుగబోతోంది. రెండు దేశాల మధ్యా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుంది. సెమీ కండక్టర్స్, అగ్రి ఫుడ్, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్, ఇన్నోవేషన్ హబ్, స్టార్టప్ హబ్స్ రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తాం. రక్షణ రంగంలోనూ భారత్‌తో ఎత్తున కలిసి పనిచేయాలని ఈయూ భావిస్తోంది. ఈయూ – ఇండియా బంధంలో ఏపీ కూడా ఓ కీలక భాగస్వామిగా ఉండబోతోంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగంలో కలిసి పనిచేసే ఆస్కారం ఉంది. ఈయూ – భారత్ మధ్య భాగస్వామ్యాన్ని ఈ సంస్కృతి, సంప్రదాయాలు మరింత దగ్గర చేస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లోని సంస్కృతీ సంప్రదాయాలు ఈయూకి దగ్గరగా ఉన్నాయి. తెలుగు సినిమాలో ఎన్టీఆర్, ఏఎన్ఆర్ లాంటి దిగ్గజాలు సృష్టించిన ప్రభావం అద్వితీయం. రాజమౌళి తీసిన సినిమాలు బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలను చూశాను. అందులో నాటు నాటు పాట నన్ను ఎంతో ఆకర్షించింది. ఏపీకి చెందిన కూచిపూడి, కలంకారి, కొండపల్లి బొమ్మలు ప్రపంచాన్ని ఎప్పుడో ఆకర్షించాయి. కళలు, సినిమా, సాహిత్యం, సంగీతం వివిధ సమాజాలను దగ్గర చేస్తాయి. ఇటీవల జరిగిన 30వ ఈయూ ఫిలిం ఫెస్టివల్ త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించేందుకు ఆస్కారం ఉంది. యూరోపియన్ యూనియన్‌గా మేము ఏపీతో కనెక్ట్ కావడానికి సిద్ధంగా ఉన్నామని డెల్ఫీ చెప్పారు.



## మలి విడత ల్యాండ్ పూలింగ్‌కు..

# రైతుల నుంచి అనూహ్య స్పందన

- గంటలోనే ఎండ్రాయిలో 400 ఎకరాలు, పెదమద్దూరులో 413 ఎకరాలు
- పెదమద్దూరులో భూ సమీకరణ ప్రక్రియ ప్రారంభించిన మంత్రి నారాయణ
- స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి రైతుల నుంచి అంగీకార పత్రాలు తీసుకున్న మంత్రి
- రైతుల స్పందన చూసి జగన్ భరించలేకపోతున్నారని మంత్రి ఆగ్రహం
- జగన్ ఎంత ప్రయత్నించినా అమరావతి ఆగబోదని ఉద్ఘాటన




అమరావతి (చైతన్యరథం): రాజధాని విస్తరణ కోసం చేపడుతున్న రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈనెల 7వ తేదీ నుంచి గ్రామాల వారీగా భూసమీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్, రైల్వే లైన్ కోసం ప్రభుత్వం భూసమీకరణ చేపడుతోంది. దీంట్లో భాగంగా మొదటిరోజు ఎండ్రాయి, వడ్డమాను గ్రామాల్లో భూసమీకరణ ప్రక్రియను స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. ఇక రెండో రోజైన గురువారం అమరావతి మండలంలోని పెదమద్దూరులో స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మంత్రి నారాయణ ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన మంత్రికి రైతులు ఘనస్వాగతం పలికారు.. ఆ తర్వాత రైతులతో సమావేశం నిర్వహించి ల్యాండ్ పూలింగ్ అంగీకార పతాలను తీసుకున్నారు..

కేవలం గంటలోనే 413 ఎకరాలకు సంబంధించిన భూయజమానులు తమ భూమిని ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఫారం – 1ను మంత్రి నారాయణకు అందజేసారు. గ్రామంలో మొత్తం 1018 ఎకరాలుండగా వాటిలో 30శాతం మొదటి గంటలోనే పూలింగ్‌కు ఇవ్వడంపై రైతులకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో భూమిలిచ్చేందుకు రైతులు ముందుకు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే ప్రవీణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆ తర్వాత మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిపై దుష్ప్రచారం చేస్తూ వ్యాఖ్యలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతి రాజధానిగా అసెంబ్లీలో అంగీకరించిన జగన్.... అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిపై మూడుముక్కలాట ఆడి రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసాడని మండిపడ్డారు. రైతులను చిత్రహింసలకు గురిచేస్తూ కోర్టుల చుట్టూ తిరిగేలా చేసాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. నేడు మలి విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు స్వచ్ఛందంగా ముందుకొస్తుండటంతో జగన్ భరించలేక తప్పుడు ప్రచారం చేస్తున్నార‌న్నారు. రాజధాని అంటే ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ఉండాలని... సీఎం ఏ ఊరు వెళ్తే ఆ ఊరు రాజధాని ఎలా అవుతుందని ప్రశ్నించారు. అమరావతిని నదీ గర్భంలో కట్టడం లేదని... రివర్ బేసిన్ కు, రివర్ బెడ్‌కు తేడా కూడా జగన్‌కు తెలియదని ఎద్దేవా చేసారు. గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతుల మేరకే రాజధాని నిర్మాణం చేస్తున్నామని స్పష్టం చేసారు. రాజధానికి పరిశ్రమలు, ఇతర కంపెనీలు రాకూడదని, ఇక్కడ యువతకు ఉద్యోగాలు రాకుండా అమరావతి నాశనం అయిపోవాలనే దురాలోచనలతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.

2014–19లో లే అవుట్ ప్లాన్, మాస్టర్ ప్లాన్, రోడ్ల డిజైన్ల రూపకల్పనకు చాలా ఆలస్యం అయిందని... ఎన్నికలకు ఏడాదిన్నర ముందు మాత్రమే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం నిర్వాకంతో వచ్చిన సాంకేతిక సమస్యలను అధిగమించి పనులు ప్రారంభించేందుకు 8 నెలలు పట్టిందన్నారు. ప్రస్తుతం అమరావతిలో రోడ్లు, భవనాలు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని, రైతులకు వివరించారు... రైతులఅబ్బిశ్రీకు ఇచ్చిన మాట ప్రకారం తూ.చ తప్పకుండా అమరావతి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు.



## అమరావతితో భారీ ఎన్టీఆర్ విగ్రహం..

### డిజైన్లను పరిశీలించిన మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో దివంగత ఎన్టీఆర్ భారీ విగ్రహం, స్మృతివనం ఏర్పాటుకు సంబంధించిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ నమూనా డిజైన్లను మంత్రులు పరిశీలించారు. విగ్రహంతో పాటు స్మృతివనం ఇతర డిజైన్లనూ ఫైనలైజ్ చేసేందుకు ఈ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామంలో కొండపై భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విగ్రహం సుమారు 3500 టన్నుల కంచుతో తయారు చేయనున్నారు. విగ్రహాలకు సంబంధించి ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్), ప్రాజెక్టు పరిధిని మంత్రి వర్గ ఉపసంఘం సమీక్షించింది. నమూనా విగ్రహం కొలతలు, భంగిమతో సహ విగ్రహ వివరాలపై తుది నిర్ధారణ చేయనున్నారు. సబ్ కమిటీ సమావేశంలో డిజైన్లు, స్థలం, నిర్మాణ ప్రణాళికలపై వివరంగా చర్చించినట్లు తెలుస్తోంది. విగ్రహం ఏర్పాటును పర్యవేక్షించే బాధ్యతలను అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏజీఐసీఎల్)కు సర్కార్ అప్పగించింది.

ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్ హాజరయ్యారు. అలాగే మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏజీఐసీఎల్) ఎండీ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కాగా... ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి రాజధానిని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. త్వరలోనే డిజైన్లు ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉంది.

### తీర ప్రాంత రక్షణ, జీవ వైవిధ్యం పెంపుదలలో

# ఏపీ రోల్ మోడల్ కావాలి

**- అందుకోసం సమష్టిగా పని చేద్దాం**
**- గ్రేట్ గ్రీన్ వాల్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం**
**- అన్ని శాఖల సమన్వయంతో అటవీ శాఖ లక్ష్యాన్ని సాధించాలి**
**- జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



అమరావతి (చైతన్యరథం): తీర ప్రాంత రక్షణకు, ప్రకృతి వైపరీత్యాల నుంచి నష్ట నివారణకు మడ అడవులు చాలా కీలకం.. మడ అడవుల్లో జీవ వైవిధ్యాన్ని రక్షంచడంలో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలోనే రోల్ మోడల్‌గా నిలవాలి.. దీనికోసం అటవీ శాఖ సిబ్బంది సమష్టిగా పని చేస్తూ ముందుకు కదలాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. 1052 కిలోమీటర్ల ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత రక్షణకు మడ అడవులు బలమైన గోడల్లాంటివి.. వీటిని పెంపొందించడంలో, రక్షంచడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా పని చేస్తుందని చెప్పారు. రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో "మడ అడవుల పెంపుదల – వాటి నుంచి సుస్థిర ఆదాయం (మిష్టి)"జాతీయ స్థాయి వర్క్ షాపు గురువారం విజయవాడలో ప్రారంభం అయ్యింది. రెండు రోజులపాటు జరగనున్న ఈ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... రాష్ట్రానికి తుపానుల ప్రభావం చాలా అధికం.. దీనివల్ల ప్రతి ఏటా అపార నష్టం జరుగుతోందన్నారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో తుపానుల వల్ల కలిగే నష్టాన్ని నివారించడానికి మడ అడవులను సమృద్ధిగా పెంచడం అనేది కీలకం. మడ అడవుల పెంపకంలో జీవ వైవిధ్యాన్ని రక్షంచాలి. మడ అడవులను కొత్తగా పెంచడంతోపాటు, ఉన్న మడ అడవులను కాపాడుకోవడం ప్రధానం. 2025 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీర ప్రాంతంలో సుమారుగా 700 హెక్టార్లలో మడ అడవులను పెంచింది. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోను కొనసాగిస్తామన్నారు.

**తీర ప్రాంతవాసులకు ఆదాయం**

మడ అడవులను పెంపకంలో, తీరప్రాంతాన్ని రక్షంచడంలో మూడు దశలుగా గ్రీన్ బెల్టు అభివృద్ధి చేయాలని భావిస్తున్నాం. దీనిలో తీర ప్రాంతవాసులను కూడా మమేకం చేసి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా వారికి సుస్థిరమైన ఆదాయం అందేలా ప్రయత్నాలు చేస్తున్నాం. తీర ప్రాంతంలో పెంచే అడవుల నుంచి ఆదాయం వచ్చే పద్ధతుల మీద స్కిల్ డెవలప్మెంట్ పెంచుతాం. వారికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తూ మార్కెటింగ్ మీద దృష్టి సారిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేసి ఆదాయం పొందే మార్గాలను కల్పిస్తామని పవన్ చెప్పారు.

**గ్రేట్ గ్రీన్ వాల్ విభిన్నమైన కార్యక్రమం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో రాష్ట్రంలో 50 శాతం భూభాగంలో గ్రీన్ కవర్ ఉండాలనే బలమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. దీనిలో భాగంగా తీర ప్రాంతంలో గ్రేట్ గ్రీన్ వాల్ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపట్టాం. తీర ప్రాంతంలో విభిన్నమైన దేశవాళీ మొక్కలను పెంచి వాటి ద్వారా ఆదాయం సాధించే ఓ బృహత్తర ప్రణాళిక దీనిలో దాగి ఉంది. పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా దాని నుంచి ఆర్థికంగా ఫలాలు స్వీకరించాలనే కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. దీనికి అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. అటవీ శాఖతోపాటు ఇతర శాఖలను కూడా సమన్వయం చేసుకొని, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. దీని ద్వారా తీర ప్రాంతానికి అద్భుతమైన రక్షణతో పాటు, తీర ప్రాంతంలో ఉన్న వారికి మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉంటాయి. దీనికి స్థానికంగా ఉన్న యువతను సమన్వయం చేసుకోవాలి. వారిని చైతన్య పరిచి కార్యక్రమం విశిష్టతను తెలియజేయాలని పవన్ సూచించారు.

**ఇతర రాష్ట్రాలతో సమన్వయం**

ప్రజలకు మేలు చేసే విషయంలో, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే విషయంలో భేషజాలకు తావు లేదు. వ్యవస్థలను మరింత బలోపేతం చేసి వారికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించాలి అన్నదే ప్రభుత్వ విధానం. మీరు చేసే పనిలో రాజకీయ ఒత్తిళ్లు, ఇతర భయాలు లేకుండా పూర్తి స్వేచ్ఛగా పనిచేసేలా చూస్తున్నాం. ఇతర రాష్ట్రాలకు సంబంధించి ఏదైనా అవసరాలు ఉంటే వారితో సంప్రదింపులు జరిపి సమన్వయంతో ముందుకు వెళ్తున్నాం. కుంకి ఏనుగుల విషయంలో, మానవ, జంతు సంఘర్షణల నివారణ విషయంలో కర్ణాటక ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులు మంచి ఫలితాలు ఇచ్చాయి. అక్కడి ప్రభుత్వం కూడా చాలా పాజిటివ్‌గా స్పందించి తగిన సహాయం అందించింది. ఇలాంటి సహకారాన్ని ఇతర రాష్ట్రాల నుంచి కూడా అవసరం ఐతే మేము తీసుకుంటాం. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ జంతు సంఘర్షణలను నివారించడానికి సాంకేతికతను ఉపయోగించుకుని సరికొత్త ఆవిష్కరణలు చేశామని పవన్ చెప్పారు.

**నా అండ ఎప్పుడు ఉంటుంది**

అటవీ శాఖ సిబ్బందికి నా అండ ఎల్లప్పుడూ ఉంటుంది. సిబ్బందితో పని చేయించుకోవడం ఒకటే కాదు వారికి తగిన విధంగా ప్రోత్సాహం అందించాలి. కష్ట సమయంలో అండగా ఉండాలి అనే కోణంలో వారి సంక్షమ నిధికి రూ.5 కోట్లను అందించాం. నా శాఖల పరిధిలో ఉన్న వారికి ఎప్పుడు అండగా నిలుస్తాను. మీరు కూడా అంతే బాధ్యతతో పని చేయాలి. కూటమి సర్కారు వ్యవస్థలను బలోపేతం చేస్తుంది. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. అలాగే అటవీ నర్సరీలను ప్రోత్సహిస్తూ, వాటి పెంపకం విషయంలో కూడా తగిన ఆదాయం వచ్చేలా గిరిజనులను ప్రోత్సహిస్తున్నాం. వైవిధ్యమైన మొక్కలు, దేశవాళీ మొక్కలు పెంపుదలకు ప్రాధాన్యమిస్తున్నాం. మిష్టి కార్యక్రమం ద్వారా మడ అడవుల సంరక్షణకు పెంపుదలకు సమగ్ర కార్యాచరణ మొదలు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షస్తున్నాను. ఈ వర్క్ షాప్ దేశంలోని తీర ప్రాంత రక్షణకు ఓ గొప్ప ముందడుగు కావాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పీవీ చలపతిరావు, 'కాంపా' జాతీయ ముఖ్య కార్యనిర్వహక అధికారి ఆనంద్ మోహన్, రాష్ట్ర అటవీశాఖ సలహాదారు మల్లికార్జున రావు, ఎన్.ఏ.ఈ.బీ. అడిషనల్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ రమేష్ కుమార్ పాండే, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక పునరుజ్జీవానికి వేదిక ఆవకాయ్ ఫెస్టివల్

**- కళలు, సాహిత్యానికి పూర్వవైభవం తెస్తాం**
**- ఏపీని ప్రపంచ సృజనాత్మక రాజధానిగా మారుస్తాం**
**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

విజయవాడ(చైతన్యరథం): పవిత్ర కృష్ణా నది తీరాన నిర్వహిస్తు న్న 'ఆవకాయ్ అమరావతి ఫెస్టివల్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి, కళా, సాహిత్య, సినిమా, పర్యాటక రంగానికి కొత్త ఊపిరి పోస్తుందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షంచారు. గురువారం విజయ వాడలో జరిగిన ఆవకాయ్ అమరావతి ఉత్సవాల ప్రారంభోత్స వంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కనుమరుగవుతున్న కళలు, సాహిత్యం, సినిమా జానపద సంప్రదాయాలకు పునరు జ్జీవం కల్పించడమే ఈ ఫెస్టివల్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి తెలుగు ఇంటికి 'ఆవకాయతో ఎంతటి విడదీయలేని బంధం ఉందో ఈ ఉత్సవం కూడా సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకం, కళా ప్రదర్శనల సమ్మేళనంగా అంతటి ఆత్మీయతను పంచుతుందని మంత్రి వివరించారు. అభివృద్ధిని కేవలం ఐటీ, పరిశ్రమలతోనే కాకుండా, 'సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ' ద్వారా సాధించవచ్చని స్పష్టం చేశారు. కథలు, సినిమాలు, డిజిటల్ కళలే పెట్టుబడిగా ఉపాధిని సృష్టించడాన్ని ఆయన 'ఆరెంజ్ రెవల్యూ షన్‌గా అభివర్ణించారు. రాబోయే రోజుల్లో ఈ నదీ తీరం ఒక సజీవ పాఠశాలగా మారుతుందని, ఇందులో 60 మందికి పైగా ప్రముఖ కళాకారులు, 40 మంది వక్తలు, 13 కళా బృందాలు పాల్గొని 28 రకాల ప్రత్యేక కార్యక్రమాలు, అంతర్జాతీయ వర్క్‌షాప్‌లు నిర్వహిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వ నూతన పర్యాటక విధానం 2024–29 ద్వారా పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించామని, దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా పెట్టుబడులు పెరిగి పర్యాటకం కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో జానపద కళలు, అన్ని రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మళ్ళీ గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భారతదేశానికే కోహినూర్ వజ్రం లాంటిదని, ఇక్కడి ప్రతి నదికి ఒక కథ, ప్రతి కళకు ఒక ఆత్మ ఉందని పేర్కొంటూ.. రాష్ట్రాన్ని ప్రపంచ సాంస్కృతిక రాజధా నిగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కలిసి రావాలని



పిలుపునిచ్చారు. అంతకుముందు పర్యాటకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాట, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మశలతో కలిసి మంత్రి దుర్గేష్ ఆవకాయ ఫెస్టివల్ ఏర్పాట్లను పర్యవేక్షంచారు.

# ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు

**- త్వరితగతిన అందుబాటులోకి తేవాలి**
**- కంపెనీల ప్రాజెక్టుల గ్రౌండింగ్‌కు చర్యలు**
**- సీఎస్ కె.విజయానంద్ ఆదేశం**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో మూడు దశల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తుండగా మొదటిదశలో 55 ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే 16 ప్రారంభం కాగా మరో 39 పార్కులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. ఎంఎస్ఎంఇ పార్కుల గ్రౌండింగ్ ప్రగతి, 2025 పార్టనర్ షిప్ సమ్మిట్లో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందాలకు సంబం ధించిన కంపెనీల గ్రౌండింగ్ ప్రగతి, జిల్లా పరిశ్రమలు, ఎక్స్‌పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ(డీఐఈపీసీ) సమావేశాల నిర్వహణ, కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన అంశాలు, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్సన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్ అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ ఎంఇ పార్కు ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పా టు చేయడం జరుగుతోందని ఆ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రెండవ దశ కింద 45 అసెం బ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే 3 ప్రారంభించగా 42 పార్కులకు శంకుస్థాపన జరిగిందని అన్నారు. మూడవ దశ కింద ఈనెలాఖరు లోగా 75 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాల్సి ఉండగా 6 పార్కులకు అవసరమైన భూమి ఏపీఐఐసీకి అప్పగించగా మిగతా వాటికి సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ జరుగుతోందని ఆ ప్రక్రి యను వేగవంతంగా పూర్తి చేసే 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ ఎంఈ పార్కులను అందుబాటులోకి తెచ్చేలా కలెక్టర్లు తగిన చర్య లు తీసుకోవాలని ఆదేశిచాంరు.

**ప్రాజెక్టుల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలి**

అనంతరం విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు–2025లో వివిధ సంస్థలు, కంపెనీలతో చేసుకున్న అవగాహనా ఒప్పందాల కు సంబంధించిన ప్రాజెక్టుల గ్రౌండింగ్ చేసేందుకు శరవేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల జరిగిన జిల్లా కలక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశాల అమలుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడుతూ జిల్లాల వారీ ఎంఎస్ఎంఈ పార్కుల ప్రగతిని వివరించారు. భూమి



గుర్తింపు, వేగవంతంగా పనులు జరిగేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని జిల్లాలోను జిల్లా పరిశ్రమలు మరియు ఎక్స్ పోర్ట్స్ ప్రమోషన్ కమిటీలను ఏర్పాటు చేసి సమావేశాలను నిర్వ హించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్, డ్రోన్ కార్పొరేషన్ సీఈవో సూర్యమన్ పటేల్ పాల్గొ న్నారు. అదేవిధంగా వర్చువల్‌గా ఏపీఐఐసీ వీసీఅండ్ ఎండీ అభిషిక్త్ కిషోర్, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# త్వరలో 'గరుడ'కు శ్రీకారం



- పేద బ్రాహ్మణులకు పథకంతో ఎంతో మేలు
- మృతుల కుటుంబాలకు రూ.10 వేల సాయం
- వారి సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి(చైతన్యరథం): త్వరలో గరుడ పథకానికి శ్రీకారం చుదుతున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైనట్లు వెల్లడించారు. సచివాలయంలో మంత్రి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గరుడ పథకం విధివిధానాలపై చర్చించారు. త్వరలో ఈ పథకానికి శ్రీకారం చుదుతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. గరుడ పథకంలో భాగంగా నిరుపేదలైన బ్రాహ్మణులు మృతిచెందితే రూ.10 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆర్థికసాయంతో పేద బ్రాహ్మణ కుటుం బాలకు కష్టసమయంలో ఉపశమనం లభిస్తుందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు ప్రాధాన్యమి స్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో పేదరిక నిర్మూలనకు 2014లోనే సీఎం చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్నో పథకాలను అమలు చేస్తూ, బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి చేశారని వివరించారు. 2014-19లో భారతి, భారతీ విదేశీ విద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ట, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడ వంటి పది పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారు. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల పథకాన్ని మొదట అమలు చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుంది. జగన్ వచ్చిన తరవాత ఆ పథకాలను నిలిపేశారు. అన్ని వర్గాల మాదిరిగానే నవరత్నాల పేరిట బ్రాహ్మణులనూ నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి కూటమి అధికారంలోకి రావడంతో బ్రాహ్మణులకు మంచిరోజులు వచ్చాయన్నారు. పాత పథకాలతో పాటు కొత్త పథకాలూ అమలుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడిరచారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బ్రాహ్మ ణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఆదాయం లేని ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని 2014-19లో సీఎం చంద్రబాబు అమలు చేశారని గుర్తుచేశారు. అప్పట్లో అర్చకులకు రూ.3 వేల గౌరవ వేతనంతో పాటు ధూప దీపాల కోసం మరో రూ.2 వేలు ఇచ్చేవారు. మళ్లీ ఇప్పుడు అర్చకుల గౌరవ వేతనం రూ.7 వేలకు, ధూప దీపాల కోసం రూ.3 వేలు పెంచుతూ ఇటీవల జీవో జారీ చేశారు. రూ.50 వేలకు పైగా ఆదాయం వచ్చే ఆలయాల్లో దేవస్థానాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ భృతిని రూ.10 వేల నుంచి రూ.15వేలకు పెంచినట్లు తెలిపారు. నిరుద్యోగ వేదపండితులకు రూ.3వేల నిరుద్యోగ భృతిని సంభావన పేరుతో అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్, ఎండీ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బస్సుల సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి మండిపల్లిని కలిసిన ప్రతినిధులు - పరిష్కారం చూపుతామని హామీ**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో తిరుగుతున్న వివిధ రకాల అద్దె బస్సుల్లో ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం కారణంగా ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో అద్దె బస్సు యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను అసోసియేషన్ల ప్రతినిధులు రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అమరావతి సచివాలయంలో మంత్రి చాంబర్‌లో మండిపల్లిని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, అల్ట్రా పల్లె వెలుగు, పల్లెవెలుగు అద్దె బస్సుల్లో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సరిపడా బస్సులు లేకపోవడం వల్ల కొన్ని చోట్ల ఓవర్ లోడింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీని కారణంగా ప్రమాదాల ముప్పు, బస్సులలో ప్రయాణికుల మధ్య వివాదా లు, సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతున్న వైనాన్ని వివరించారు. అలాగే ఓవర్ లోడింగ్ కారణంగా బస్సుల నిర్వహణపై అదనపు ఆర్థిక భారం పడుతున్నట్లు చెప్పారు. ప్రమాదం జరిగిన సందర్భంలో ఇన్సూరెన్స్ కవరేజ్‌కు సంబంధించి సమస్యలు ఎదురవుతున్నా యని తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రజా రవాణా వ్యవస్థపై ప్రభావం పడకుండా, అలాగే అద్దె బస్సు యజమానులకు అన్యాయం జరగకుండా సమస్యలకు పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విధానాలు ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడినవేనని, వాటి అమలులో ఏర్పడే సమస్యలను సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# త్వరలో జగ్గయ్యపేటలో డిఫెన్స్ కారిడార్

- పట్టణంలో మంచినీటి సౌకర్యానికి రూ.100 కోట్లు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
- ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లకు అభినందన సభ
- పాల్గొన్న నక్కా ఆనందబాబు, ఎమ్.ఎస్.రాజు



జగ్గయ్యపేట(చైతన్యరథం): పట్టణ అభివృద్ధిపై ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పట్టణానికి శాశ్వత పరిష్కారంగా మంచినీటి సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అలాగే రాబోయే రోజుల్లో జగ్గయ్యపేటలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు జరగనుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా మల్లెల సీతమ్మతో పాటు మరో 13 మంది డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టిన సందర్భం గా మార్కెట్ యార్డ్‌లో గురువారం అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నక్కా ఆనందబాబు, ఎమ్.ఎస్.రాజు పాల్గొనగా, అతిథులుగా ఎంపీ కేశినేని శివనా థ్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని స్పష్టం చేశారు. దళిత మహిళలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ మల్లెల సీతమ్మను ఏఎంసీ చైర్మన్‌గా నియమించటం ఇందుకు నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యంగా మారిన మార్కెట్ యార్డులకు పూర్వ వైభవం తీసుకురావడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి సిక్స్ లైన్ అభివృ ద్ధిలో జగ్గయ్యపేట కీలక పాత్ర పోషించబోతుందని, కోదాడ- జగ్గయ్యపేట రహదారికి కూడా మంజూరు లభించిందని తెలిపారు. దీనివల్ల ప్రాంత అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎం సీ వైస్‌చైర్మన్ అడుసుమిల్లి ప్రభాకర్‌రావు, డైరెక్టర్లు కొర్రకుట్టి వెంకాయమ్మ, ఏసు పోగు వెంకటేశ్వర్లు, సయ్యద్‌జాన్ బాషా, ఇస్లావత్ శ్రీను, వల్లంకొండ లక్ష్మ, తుదుము శైలజ, నందమూరి మాధవి, బొల్ల నాగమణి, గింజుపల్లి రోశయ్య, కోరంపల్లి ఓంకార లక్ష్మి, గుత్తికొండ శ్రీనివాసరావు, దేవరశెట్టి నాగప్రసాద్, గుంజ నరసయ్య పాల్గొన్నారు.

# దుర్గగుడి విద్యుత్ బిల్లుల అంశం పరిష్కారం

- పెండింగ్ బకాయిల చెల్లింపునకు అంగీకారం
- సోలార్ ప్లాంట్‌లో నెట్ మీటర్ల ఏర్పాటు
- సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ
- అధికారులతో మంత్రులు గొట్టిపాటి, ఆనం సమీక్ష



అమరావతి (చైతన్యరథం): విజయవాడ దుర్గగుడికి సంబంధించి విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖల మధ్య నెలకొన్న సమస్య కొలిక్కి వచ్చింది. భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయ పవిత్రత కాపాడేలా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. గురువారం అమరావతిలోని సచివాలయం రెండో బ్లాక్‌లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. దుర్గగుడిపై విద్యుత్ సరఫరా నిలిపివేతతో పాటు, సోలార్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు కనెక్ట్ చేసే అంశాన్ని మంత్రులు సమీక్షించారు. ఇరు శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రులు సూచించారు. భక్తుల మనోభావాలకు పెద్ద పీట వేస్తూ నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. మరో వైపు దుర్గగుడికి చెందిన ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్‌కు రెండు 500 కిలోవాట్ల సామర్థ్యం గల రెండు నెట్ మీటర్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారులు అంగీకరించారు. అలాగే దుర్గగుడికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. అయితే పెండింగ్ బకాయిలను విడతల వారీగా చెల్లించేందుకు కూడా ఇరు శాఖల ఉన్నతాధికారుల మధ్య సయో ధ్య కుదిరింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తా మని ఇరు శాఖల అధికారులు మంత్రులకు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, దుర్గగుడి ఈవో శీనానాయక్ తో పాటు విద్యుత్, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోనసీమ ప్రభల తీర్థానికి 'రాష్ట్ర పండుగ' హోదా

- వైభవంగా ఉత్సవాల నిర్వహణకు చర్యలు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



అమరావతి(చైతన్యరథం): కోనసీమ విశిష్ట సంప్రదాయమైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ మంత్రి మండలి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, సాంస్కృతిక, సృజ నాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కొనియాడారు. ఈ మేరకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్య వాదాలు తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయం లోని 4వ బ్లాక్ ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడు తూ కీలక అంశాలను వెల్లడించారు. 400 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రభల తీర్థానికి రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా తెలుగువారి సంస్కృతికి, ఆచారాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అంతర్జాతీయ స్థాయి లో మరింత గుర్తింపు పొందుతుందని, తద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వేళ కనుమ నాడు నిర్వహించే ఈ తీర్థం, 11 పురాతన శైవ క్షేత్రాల కలయికతో అత్యంత వైభవంగా జరు గుతుందని వివరించారు. కౌశికా నదిలో ప్రభల ఊరేగింపు వంటి అద్భుత దృశ్యాలను చూడటానికి ఏటా సుమారు 6 లక్షల మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు, కేంద్ర పర్యాటక శాఖ గుర్తింపు పొందిన ఈ ఉత్సవానికి ఇప్పుడు రాష్ట్ర పండుగ హోదా రావ దం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఈ వారస త్వాన్ని మరింత భద్రంగా అందించేందుకు, ఉత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే దుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## రాయచోటిలో ఆధునిక క్రీడా స్టేడియం

- డీపీఆర్ పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- మూడెకరాల్లో రూ.7.5 కోట్లతో మల్టీ స్పోర్ట్స్ సముదాయం



అమరావతి (చైతన్యరథం): పట్టణంలో ఆధునిక క్రీడా స్టేడియం ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో మూడు ఎకరాల విస్తీర్ణంలో మల్టీ స్పోర్ట్స్ రిక్రియేషన్ అండ్ రికవరీ క్రీడా సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఈ స్టేడియానికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను అమరావతిలోని తన చాంబర్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. తక్కువ కాల వ్యవధిలో నూతన నిర్మాణ శైలితో, ఆధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఏడాదిలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడా సముదాయంలో ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా వసతులు అందుబాటులోకి రానున్నాయి. కబడ్డీ, క్రికెట్, స్విమ్మింగ్, హాకీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, యోగా, జుంబా, మార్షల్ ఆర్ట్స్ వంటి అనేక క్రీడలకు అనువైన స్టేడియాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ఒకేసారి సుమారు 100 మంది క్రీడాకారులు శిక్షణ పొందే విధంగా ఈ స్టేడియాన్ని రూపొం దిస్తు న్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లు నిర్వహించేలా నిర్మాణం ఉండనుంది. ప్రత్యేక ఆకర్షణగా సుమారు 800 మీటర్ల వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆర్కిటెక్ట్‌లు తెలిపారు. రాయచోటి యువతకు క్రీడల్లో ప్రోత్సాహం అందించి, ప్రతిభను వెలికి తీసే దిశగా ఈ క్రీడా స్టేడియం కీలకంగా మారనుంది.

**మండిపల్లిని కలిసిన ఆర్టీసీ ఉన్నతాధికారులు**

అమరావతి సచివాలయంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లిని ఆయన ఛాంబర్‌లో ఆర్టీసీ ఉన్నతా ధికారులు ఈడీలు బ్రహ్మానందరెడ్డి, అప్పలరాజు, రవీంద్రవర్మ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండగ సమయంలో రవాణా వ్యవస్థ, ఆర్టీసీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.

# సీమ ప్రజలు ఎందుకు ఛీకొట్టారు.. జగన్‌రెడ్డీ?

- గత ఎన్నికల్లో ఇక్కడ 42 సీట్లు కోల్పోలేదా?
- అనుమతుల్లేకుండా ఎత్తిపోతల చేసింది దోపిడీకి కాదా?
- కూటమి పాలనలో ఎన్టీఆర్ వైద్యసేవలు పెరిగాయి
- జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి గురువారం మీడియా సమావేశంలో వివిధ అంశాలపై చేసిన వ్యాఖ్యలపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. గత ఎన్నికల్లో 11 అసెంబ్లీ స్థానాలకు పతనమై వారానికోసారి బెంగుళూరు నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు చుట్టపుచూపుగా వస్తూ ఉదయం 11 గంటలకు పత్రికా సమావేశాలు నిర్వహించి గంటల తరబడి ప్రసం గాలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి జగన్‌రెడ్డి నానా అగచాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రజలపట్ల మొసలికన్నీరు కారుస్తున్న జగన్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవాన్ని గుర్తుచేసుకుని దానికిగల కారణాలు తెలుసుకోవాలని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో జగన్ పార్టీకి మొత్తం 52 స్థానాల్లో 49 సీట్లను కట్టబెట్టిన సీమ ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమికి 45 స్థానాలతో ఎందుకు అందలం ఎక్కించారో గుర్తెరిగి ఇప్పటికైనా మోసపూరిత వైఖరిని మార్చుకోవాలని హిత వుపలికారు.

**దోపిడీ కోసం అనుమతుల్లేకుండా పనులు**

రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో తగిన అనుమతులు లేకుండా భారీ వ్యయంతో పనులు చేపట్టిన జగన్ ఎన్జీటీ ఆదేశాలతో వాటిని అర్ధాంతరంగా నిలిపివేసిన వాస్తవాన్ని విస్మరించి కూటమి ప్రభుత్వంపై బురదజల్లడం తనకు అంటిన మకిలిని తొలగిం చుకోవడానికేనని అన్నారు. ఐదేళ్ల పాలనలో పంచ భూతాలను దోచుకున్న జగన్ రెడ్డికి అభివృద్ధి, సంక్షేమాల సమన్వయ వారధిగా ఖ్యాతిగాంచిన ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని మంత్రి స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు స్థాయికి జగన్‌రెడ్డి ఏ మాత్రం సరిపోరని, వారివురి మధ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గతాన్ని మరచి తాను మళ్లీ అధికా రంలోకి వస్తానని పగటికలలు కంటున్నారని, కళ్లు తెరిచి రాష్ట్ర ప్రజలు తిరిగి ఎన్నటికీ తనను అంగీకరించరన్న కఠోర వాస్తవాన్ని జగన్ రెడ్డి తెలుసుకోవాలని హితవు పలికారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ- వాస్తవాలు**

2024 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలై గద్దె వీడే నాటికి జగన్ రెడ్డి రూ.2,400 కోట్ల మేరకు ఆరోగ్యశ్రీ బకాయిలను అనుబంధ ఆసుపత్రులకు చెల్లించలేదని పేర్కొన్నారు. ఈ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రాజకీయ ఉనికి కోసం నగదు రహిత వైద్య సేవల అమలుపై జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గత 13 నెలల కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి జగన్ హయాంలో కంటే 80% మెరుగైన సేవలు పెరుగుదల నమోదైందని, లబ్ధిదారుల సంఖ్య 21% పెరిగిందని, దీని అర్థమేమిటని ప్రశ్నించారు. పదేపదే జగన్‌రెడ్డి అసత్యాలు పలకడం ఆయనలోని నెలకొన్న నైరాశ్యాన్ని తెలియచేస్తుందన్నారు. తన నిర్వాకాలతో రాజకీయ సమాధికి చేరువగా ఉన్న మాజీ సీఎం నిరంతర అసత్యాలతో అధికార సౌధాలు నిర్మించలేరని మంత్రి ఎద్దేవా చేశారు. వైద్యం వంటి ముఖ్యమైన రంగాల్లో పీపీపీ విధానం అనుసరణీయమని దేశ విదేశాల్లో స్పష్టమవుతుండగా ప్రైవేటీకరణగా జగన్ పేర్కొనడం ఆయన అవివేకం. అహంకారానికి నిదర్శనమని దుయ్యబట్టారు.

## చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్యవర్గం ప్రమాణం

- పాల్గొన్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



చిత్తూరు(చైతన్యరథం): జిల్లా టీడీపీ కార్యాలయంలో నూత నంగా ఎంపికైన చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు షణ్ముఖరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్‌చౌదరి ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులచే చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు ప్రమాణం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు టీడీపీ చిత్తూరు పార్లమెంట్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ అధ్యక్ష, కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్‌కుమారి అముద, ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, మురళీమోహన్, భానుప్ర కాష్, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, ఆర్టీసీ రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, పీకేఎం చైర్మన్ సురేష్‌బాబు, చూడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే మనోహర్, టీడీపీ అధికార ప్రతినిధి వెంకటేష్ సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అక్రమాలపై ఫిర్యాదు

- డిప్యూటీ మేయర్ పదవి ఇప్పిస్తానని మోసం
- పెద్దిరెడ్డి అండతో వైసీపీ నేతల భూ దందాలు
- సైనికుడి కుటుంబంపై ఆ పార్టీ నేతల దాడి
- ప్రజావినతుల్లో న్యాయం చేయాలని బాధితుల గోడు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురు వారం ప్రజావినతుల్లో వైసీపీ నాయకుల దందాపై గోడు వెళ్లబోసు కున్నారు. తమకు న్యాయం చేయాలని విన్నవించారు. కర్నూలుకు చెందిన శోభారాణి తన సమస్యను వివరిస్తూ ఎంప్లాయిమెంట్, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా మెప్మా ప్రాజెక్టుల ద్వారా "అభి" ఇనిస్టి ట్యూషన్ స్థాపించి నిరుపేద మహిళలకు ఉచితంగా ఫ్యాషన్ టెక్నాలజీ, టైలరింగ్, డిజైనింగ్ వంటి శిక్షణలు అందిస్తున్నాను. సామాజిక సేవలు చూసి కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ. హఫీజ్‌ఖాన్ రాజకీయ భవిష్యత్తు కల్పిస్తానని నమ్మబలికారు. డిప్యూటీ మేయర్ పదవి పేరుతో తన వద్ద నుంచి రూ.3.70 కోట్ల నగదును తీసుకుని చివరకు మోసం చేసి పార్టీ బీ-ఫారం వేరే వ్యక్తికి ఇచ్చారు. డబ్బుకు భద్రతగా ఎమ్మెల్యే భార్య పేరుతో చెక్కు లు, ప్రామిసరీ నోట్లు ఇచ్చారు. అంతేకాక 2021 జనవరిలో హైదరాబాద్‌లో పూజ పేరుతో తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడి చేశారని, తిరిగి ప్రశ్నించగా తన కులాన్ని ఉద్దేశించి అశ్లీల పదజాలంతో దూషించి దాడి చేశారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని నేతలు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఏపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

**పెద్దిరెడ్డి అండతో ఆక్రమణ యత్నం**

అన్నమయ్య జిల్లా సదుం మండలం మారుతీశ్వరరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్ అంకిరెడ్డి నారా యణరెడ్డి, అంకిరెడ్డి అమరనాథరెడ్డిలు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గం అండతో మండల స్థాయి సకల శాఖల అధికారుల సహకారంతో అక్రమంగా



ఆక్రమించుకుంటున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియను చట్టబద్ధంగా నిష్పక్ష పాతంగా నిర్వహించి ప్రభుత్వ భూములకు సంబంధించి ఫెన్సింగ్, కంచె ఏర్పాటు, హద్దు రాళ్లు పాతడం, నోటీసు బోర్డులు ఏర్పాటు చేసి ఆక్రమణలను అడ్డుకోవాలని కోరాడు.

**జవాన్‌పై వైసీపీ నేతల దౌర్జన్యం**

శ్రీకాకుళం జిల్లా హిర మండలం ధనుపురం గ్రామానికి చెందిన శ్యామలరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తాను స్వయంగా నిర్మించుకున్న ఇంటి ముందు దారిని వైసీపీకి చెందిన వ్యక్తులు అక్రమంగా అడ్డగించి కుటుంబ సభ్యుల ను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇటీవల తన తండ్రిపై కూడా దాడి చేశారు. తాను ఐటీబీపీ జవాన్ గా చైనా బోర్డర్ వద్ద దేశ రక్షణ విధులు నిర్వహిస్తున్నాను. ఈ పరిస్థితుల్లో ఇంటి వద్ద జరుగుతున్న దౌర్జన్యాలు తనకు మానసిక వేదన కలిగిస్తున్నాయి. ఈ ఘటనపై స్థానిక సీఐకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని, అలాగే తహసీల్దార్ రాళ్ల తొలగించాలని ఆదేశించినా ప్రత్యర్థులు పాటించడం లేదు. ప్రభు త్వం, పోలీస్ శాఖ వెంటనే జోక్యం చేసుకుని దారిని తెరిపించి దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి తన కుటుంబా నికి రక్షణ కల్పించాలని కోరాడు.

**అక్రమంగా భూమిని ఆన్‌లైన్ చేసుకున్నారు**

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం పెట్లూరు గ్రామానికి చెందిన వెంకటయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.122/4లో యా.0.53 సెంట్ల భూమిని పీ ఫారం ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ భూమికి సంబంధించి పాసు పుస్తకం నెం.163015 కూడా తన వద్ద ఉంది. అయితే త్రివిక్రమరావు అనే వ్యక్తి అధికారులను ప్రలోభ పెట్టి అక్రమంగా ఆన్‌లైన్ అడంగల్, 1-బీ రికార్డులు తన పేరుపై మార్పించుకున్నాడు. తాను అడంగల్, పాసు పుస్తకం సహా అన్ని చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉన్నప్పటికీ వైసీపీ నాయకులు పలుకు బడితో భూ మార్పిడి చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన శంకరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.295/9లోని య.0.90 సెంట్లు భూమి చట్టబద్ధమైన డాక్యుమెంట్ల ప్రకారం తనకు చెందాల్సి ఉండగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సాంబశివరావు అనే వ్యక్తి, స్థానిక వీఆర్వోతో కుమ్మక్కై 05.10.2021న అక్రమంగా ఆన్‌లైన్ నమో దు చేసుకున్నాడు. ఈ అక్రమంపై ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి బెదిరింపులు, తప్పుడు నివేదికలే వస్తున్నాయి. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**వైసీపీ నేతల భూకబ్జా**

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం పెనకచెర్ల కొత్తపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. సర్వే నెంబరు 144లో తమకు భూమి కలదు. ఆ భూమిని వైసీపీకి చెందిన బి.రామాంజనమ్మ, ఈ.బి.రిజా అనే వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారు. ఈ విష యాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చైతన్యరథం

# యాగంటి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

**దేవాదాయ మంత్రిని కోరిన బీసీ జనార్దన్‌రెడ్డి - సానుకూలంగా స్పందించిన ఆనం**



అమరావతి (చైతన్యరథం): నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలోని 2వ బ్లాక్‌లో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో గురువారం ఆర్ అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమావేశమయ్యారు. బనగానపల్లె నియోజక వర్గంలోని గొప్ప శైవ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాగంటి ఆలయా నికి, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే భక్తులకు అన్ని విధాలు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన ఆవశ్యకతపై మంత్రులు చర్చిం చారు. ఈ సందర్భంగా యాగంటి ఆలయానికి వచ్చే భక్తులకు వసతి సదుపాయం కల్పించేందుకు వసతి భవనాలు నిర్మించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కోరారు. అలాగే ఏడాదికి దాదాపు 5 లక్షల వరకు లడ్డూ ప్రసాదం భక్తులు తీసుకెళ్తు తున్న క్రమంలో లడ్డూ పోటు భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

దేవాలయంలో దాదాపు 208 మెట్లు ఉన్న క్రమంలో వృద్ధులు, వికలాంగులు ఎక్కడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో వారికి అనుకూలంగా ఉండేలా ర్యాంప్, లిఫ్ట్ వంటివి ఏర్పాటు చేయా లని తెలిపారు. పర్వదినాల్లో పెద్దఎత్తున భక్తులు వచ్చే క్రమంలో క్యూలైన్లు, భక్తుల కోసం అన్నదాన సత్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.

గతేడాది డిసెంబర్ నాటికి యాగం టి ఆలయంలో స్వామి వారి నిధులు రూ. 3.90 కోట్లు ఉండగా, అందులో రూ. 1.5 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయగా, ఇంకా దాదాపు 2.50 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, ఆ నిధులను ఆలయ మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిం చుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. యాగంటి ఆలయం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉన్న క్రమంలో ఆల య అభివృద్ధికి తలెత్తుతున్న సమస్యలను తెలిపారు. ముఖ్యంగా దేవాలయంలో నీరు లీకేజీ అవుతున్నప్పటికీ, పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉండటం ద్వారా వాటిని నియంత్రించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ అంశాలపై సాను కూలంగా స్పందించిన మంత్రి ఆనం, దేవాదాయ శాఖ అధికా రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ శాఖ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పెనుకొండలో ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రం

- **రూ.425.20 కోట్లతో 60 ఎకరాల్లో నిర్మాణం**
- **ప్రత్యక్షంగా, పరోక్షంగా 4,035 మందికి ఉపాధి లబ్ధి**
- **బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండకు ప్రతిష్ఠాత్మకమైన ఇస్కాన్ టెంపుల్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక బేస్ క్యాంప్ రానుంది. రూ. 425.20 కోట్లతో ఈ ఆధ్యాత్మిక బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తు న్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ బేస్ క్యాంపు ఏర్పాటుతో 4,035 మంది కి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి లభించనుందని వెల్లడించారు. ఈ మేరకు గురువారం మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. పెనుకొండ లోని ప్రఖ్యాతగాంచిన గణగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఉన్న కొండపై ఇస్కాన్ టెంపుల్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక బేస్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రూ. 425.20 కోట్లతో ఈ ఆధ్యాత్మిక బేస్ క్యాంపు ఏర్పాటుకు రెండ్రోజుల కింద ట జరిగిన రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహం బోర్డు(ఎస్ఐపీబీ) పచ్చ జెండా ఊపిందన్నారు. 60 ఎకరాల్లో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో ఆధ్యాత్మిక బేస్ క్యాంపు ఏర్పాటుకు ఆమోదం లభించిందని తెలిపారు. ఇస్కాన్ టెంపుల్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక బేస్ క్యాంపు ఏర్పాటుతో పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా పెనుకొండ అభివృద్ధి చెందుతుందన్నారు. దేశ, విదేశాలకు చెందిన భక్తులు పెనుకొండకు రానున్నారన్నారు. ఈ బేస్ క్యాంపు ఏర్పాటుతో 1,035 మందికి ప్రత్యక్షంగా, 3వేల మందికి పరోక్ష ఉపాధి లభించనుంద న్నారు. త్వరలోనే ఇస్కాన్ టెంపుల్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక బేస్ క్యాంప్ ఏర్పాటు కు సంబం ధించిన పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టును పెనుకొండకు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# రాయలసీమ అభివృద్ధి పేరుతో జగన్ దందా

- **లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రూ.900 కోట్లు దోచుకున్నారు**
- **ఐదేళ్ల పాలనలో చేసిన ఒక్క మంచిపని కూడా లేదు**
- **అసత్య ప్రచారంతో ప్రజలను నమ్మించలేరు**
- **అమరావతిపై ఆయన వ్యాఖ్యలు విరుద్ధం**
- **టీడీపీ హయాంలోనే సీమకు ప్రాజెక్టులు**
- **మంత్రులు పయ్యావుల, బీసీ జనార్దనరెడ్డి,**
- **ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు**

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి అసత్యాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు నమ్మే స్థితిలో లేరని మంత్రులు పయ్యావుల కేశవ్, బి.సి.జనార్ద నరెడ్డి, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువా రం సచివాలయం ప్రచార విభాగంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాయలసీమకు తమ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా లబ్ధిచేకూరడం జరుగుతున్నదని, ప్రత్యేకించి సాగు, తాగునీటి ప్రాజెక్టులు అన్నింటికి శంకుస్థాపన చేసి పూర్తిచేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు.

## లిఫ్ట్ కాదు తెఫ్ట్ ఇరిగేషన్ అయింది

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాయలసీమ పట్ల నాటకీయ ప్రేమ ప్రదర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయన చెప్పిన ప్రతి మాట అసత్యాలతో నిండినదేనని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తిచేశానని చెప్పడం అబద్ధ మని, వాస్తవానికి ఆయన ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేసుకునే ముందరి పనులు మాత్రమే (ప్రీ డీపీఆర్ వర్క్స్) చేసినట్లు స్వయం గా సమర్పించిన అఫిడవిట్‌లో అంగీకరించారని పేర్కొన్నారు. ఆ ప్రాజెక్ట్ పేరుతో రూ.900 కోట్లు తీసుకువచ్చి అవినీతికి వాడు కోవడం వల్ల అది "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కాక "రాయలసీమ తెఫ్ట్ ఇరిగేషన్ అయిందని అన్నారు. జీఓ నెం.364 ప్రకారం అది సాగునీటి ప్రాజెక్ట్ కాక తాగునీటి పథకం అని ఆయనే ప్రకటిం చారని గుర్తుచేశారు. అంతేకాక జీఓ నెం.365 (08.07.2020) ద్వారా ఆయన ప్రభుత్వం 198 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిం దని, అందులో 102 రాయలసీమ ప్రాజెక్టులే ఉన్నాయని వివరిం చారు. మరోవైపు చంద్రబాబు పాలనలో ముచ్చుమర్రి ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమకు నీరు అందించడం జరిగిందన్నారు. భోగా పురం విమానాశ్రయం, హంద్రీనీవా, వెలుగొండ వంటి ప్రాజెక్టుల కు సంబంధించిన అనుమతులు కూడా తెలుగుదేశం ప్రభుత్వం లోనే లభించాయని స్పష్టం చేశారు. ఆయన పాలనలో రాయలసీ మకు నీటిబొట్టు కూడా రాలేదని, నిధులు మళ్లించబడ్డాయని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ ప్రాజెక్టులు వేగంగా పునరుద్ధరించబడి పరిమిత నిధులతోనే అత్యంత చిత్తశుద్ధితో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాయల సీమ రైతుల కలలను నెరవేర్చడంలో ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. అమరావతిపై వారు చేసిన వ్యాఖ్యలు విరుద్ధమని, నాగరికత ఎప్పుడూ నదుల ఒడ్డునే వికసించిందని అన్నారు.



## రాయలసీమపై కపట ప్రేమ..అబద్ధాలు

ఆర్అండ్‌బీ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి రాయలసీమపై కపట ప్రేమ చూపిస్తూ అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో సీమ కోసం చేసిన ఒక్క అభివృద్ధి పనిని కూడా చూపిం చలేకపోయారని విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి పేరుతో కమీషన్ ప్రాజెక్టులు, అవినీతి ఒప్పందాలు మాత్రమే జరిగాయని, జోలదొరాసి రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు కేవలం కాగితాలపైనే ఉన్నాయని తెలిపారు. ఆయన ఇచ్చిన రూ.1,700 కోట్ల కాంట్రా క్టులు చివరికి అవినీతి మార్గంలోనే మాయమయ్యాయని, పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అవుకు టన్నెల్, గాలేరు-నగరి, జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టులు కూడా ఆయన హయాంలో నిలిచిపో యాయని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక వాటిని తిరిగి పూర్తి చేసి రాయలసీమ రైతులకు నీరు అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో తీసుకున్న రూ.900 కోట్లు వేరే ప్రయోజనాలకు మళ్లించి, ఒక్క అడుగు పనీ చేయలేదని అన్నారు. అదే సమయంలో చంద్రబాబు ప్రభుత్వం రూ.1,200 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా– గోదావరి లింక్ సాధించి రాష్ట్రానికి శాశ్వత లాభం చేకూర్చిం దని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాయలసీమపై ఖర్చు చేసినది రూ.2,000 కోట్లు మాత్రమే, అది కూడా నిర్వహణకు మాత్రమే కాగా, తమ ప్రభుత్వం రూ.20,000 కోట్లు (2014-19) ఖర్చు చేసిందన్నారు. అంతే కాక మరో రూ.8,000 కోట్లు కేటాయించి వేగంగా పనులు కొనసాగి స్తోందని చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టు సామర్థ్యం 40 టీఎంసీలు కాగా, ఇప్పటికే 37 టీఎంసీలు నీటిని నిల్వచేసి వచ్చే సంవత్సరం 50 టీఎంసీల లక్ష్యంతో ముందుకు వెళ్తోందని వివరించారు. గత పాలనలో ఆగిపోయిన కర్నూలు ఎయిర్‌పోర్ట్ మళ్లీ ప్రాణం పోసింది తమ ప్రభుత్వమేనన్నారు. కడప స్టీల్ ప్లాంట్ మాత్రం గత పాలకుల చేతిలోనే నిలిచిపోయిందని అన్నారు. రాయలసీమ అభివృద్ధి, సాగునీరు, పరిశ్రమలు, ఉపాధి కల్పన తదితర ప్రగతి అంతా చంద్రబాబు నాయక త్వంలోని ప్రస్తుత ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## రాయలసీమ పేరెత్తే అర్హత లేదు

ప్రభుత్వ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ పేరు ఎత్తి మాట్లాడే నైతిక హక్కు కూడా లేని జగన్ రాయలసీమ ప్రయోజనాలపై మాట్లాడటం రాయలసీమ ప్రజల కు అవమానమన్నారు. ఆయన ఎక్కువకాలం రాయలసీమ వెలుపల నివసిస్తూ ప్రజల జీవన వాస్తవాలు తెలియక అబద్ధాలతో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ హక్కులను కాపాడింది, అభివృద్ధికి పునాది వేసింది టీడీపీ మాత్రమేనని తెలిపారు. ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రధాన పథకాలను ఆలోచించి 80 టీఎంసీల మిగులు జలాల వినియోగం సూత్రాన్ని ప్రవేశపెట్టగా, ఆ దూరదృష్టిని చంద్రబాబు వాస్తవం చేశారని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో రాయలసీమలో రూ.20,000 కోట్లు ఖర్చుచేసి హంద్రీ నీవా, వెలుగొండ, గండికోట వంటి ప్రాజెక్టులను పూర్తి చేయ డం జరిగిందని, 2024 తర్వాత కేవలం ఒకన్నర సంవ త్సరంలోనే రూ.8,000 కోట్లు కేటాయించి రాయలసీమను అభివృద్ధి గాడిలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు సామర్థ్యం 40 టీఎంసీలు కాగా, ఈ ఏడాదే 37 టీఎంసీలు నీటిని నిల్వచేసి, వచ్చే ఏడాది 50 టీఎంసీలు లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇదే సమయం లో గత ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా ముందుకు పోలేదని, వారి ప్రభుత్వం మొత్తం రూ.2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, అది కూడా నిర్వహణకే పరిమితమైందని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రూ.900 కోట్లు దోచుకున్నారని, సాగునీటి ప్రాజెక్టు అని చెప్పి చివరికి తాగునీటి పథకంగా మార్చారని విమర్శించారు.

## ప్రాజెక్టులను రద్దు చేసి రైతుల కలలను చిదిమేశారు

జగన్‌రెడ్డి జీఓ నెం. 365 (08-07-2020) ద్వారా 198 సాగునీటి ప్రాజెక్టులను, అందులో 102 రాయలసీమ ప్రాజెక్టులను రద్దు చేయడం ద్వారా రాయలసీమ రైతుల కలలను చిదిమేశారని కాలువ మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కాలంలో వైఎస్ "మిగులు నీటికి హక్కులు కోరం" అని ఇచ్చిన అఫిడవిట్ రాయలసీమకు నష్టం చేయడం జరిగిం దని, ఆ సమస్యను జగన్‌రెడ్డి మరింత జఠిలం చేశారని విమ ర్శించారు. దీనికి విరుద్ధంగా చంద్రబాబు 2015లో కృష్ణా జలాలపై చాకచక్యంగా చర్చలు జరిపి ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీల కేటాయింపును సాధించారన్నారు. అలాగే ముచ్చు మర్రి ప్రాజెక్ట్ ద్వారా 798 అడుగుల ఎత్తు నుండి నీటిని లిఫ్ట్ చేసి రాయలసీమకు సాగునీరు అందించారన్నారు. గత ముఖ్య మంత్రి పాలనలో రాయలసీమపై దోపిడీ, అవినీతి, నిర్లక్ష్యం ముద్ర వేయడం జరిగిందని, ఆయన అనుచరులు పిఎల్ఆర్ కంపెనీల పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం చంద్రబాబు, ఆర్థిక మంత్రి, జలవనరుల శాఖ మంత్రి రాయలసీమ ప్రాజెక్టుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తూ ఉద్యా నవనాలు, డ్రిప్ సబ్సిడీ, సాగునీటి పథకాలు పునరుద్ధరించారని వివరించారు.

చైతన్యరథం

# అమరావతిపై.. మళ్లీ అవే కుట్రలు

- చట్టబద్ధత కల్పించే వేళ విషపు మాటలు
- నదీగర్భంలో నిర్మాణాలంటూ మతిలేని వ్యాఖ్యలు
- రాజధాని అనే పదమే లేదని వితండవాదం
- సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అంటూ పిచ్చి ప్రేలాపనలు
- నాడు రైతులకు దారుణ వేధింపులు.. నేడు న్యాయం జరగటం లేదంటూ మొసలి కన్నీరు




అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ కుట్రలకు తెర తీశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ కుయుక్తులకు పాల్పడుతున్నారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అంటూ ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకే అనుమతులివ్వరని.. అలాంటిది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతి గురించి వ్యంగ్యంగా మాట్లాడారు.

భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకు.. ఎర్రబస్సు కూడా పోని ఊరికి ఎయిర్ బస్సెందుకు.. ఎయిర్ పోర్టుకు అన్ని వేల ఎకరాలు ఎందుకు.. అప్పట్లో భోగాపురం కబుర్లు చెప్పి ఎయిర్ పోర్టుకు అడ్డం పడే ప్రయత్నం చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు అమరావతి విషయంలోనూ అదే నీచ రాజకీయాలు చేస్తున్నారు. అమరావతికి అన్ని భూములెందుకు.. ఇన్ని భూములెందుకు.. లక్ష కోట్లు ఖర్చు పెట్టడం ఎందుకు..మరో లక్ష కోట్లు ఎందుకు అంటూ తనకు మాత్రమే సాధ్యమైన తీరులో పిచ్చిమాటలు మాట్లాడారు. అమరావతికి రెండు లక్షల కోట్లు కావాలని జగన్ తాజాగా లెక్కలు చెప్పారు. మొదట 50వేల ఎకరాలకు లక్ష కోట్లు కావాలట.. తర్వాత యాభై వేల ఎకరాలకు మరో లక్ష కోట్లు కావాలట..ఈ లెక్కలన్నీ ఎవరు చెప్పారంటే.. ఏమో తెలియదు. ప్రభుత్వ డీపీఆర్ ప్రకారం అది సస్టెయినబుల్ ప్రాజెక్ట్. ప్రస్తుతం రుణాలు తీసుకుని కట్టినా మొత్తం అమరావతి తీర్చేసుకుంటుంది. అదనంగా ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు ఉపాధి లభిస్తుంది. ఇది జగన్‌కు అర్థం కాదు.

అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల జగన్‌కు కళ్లూ.. చెవులుగా భావించే సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. రాజధాని అమరావతిపై తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజధానిపై మళ్లీ మాట మారుస్తూ జగన్ నాలిక మడతేస్తున్నారంటూ విమర్శలు ఊపందుకున్నాయి.

2014లో తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయింది. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ ఉండిపోయింది. అదే సమయంలో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. రాజధాని ఏర్పాటు కోసం రాష్ట్రంలోని అనేక ప్రాంతాలను పరిశీలించి.. చివరకు గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలో తూళ్లురుతోపాటు 28 గ్రామాల పరిధిలో రాజధాని అమరావతి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అసెంబ్లీలో స్వాగతిస్తూ అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ప్రకటన చేశారు. తరువాత రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

తరువాత 2019లో వైసీపీ అధికారంలోకి రావటంతో అమరావతికి జగన్ గ్రహణం పట్టింది. అమరావతి పూర్తయితే ఎక్కడ చంద్రబాబుకు పేరొస్తుందో అనే దుర్బుద్ధితో పరిపాలన వికేంద్రీకరణ అంటూ మూడు ముక్కలాటకు జగన్ తెరతీశాడు. ఏపీకి మూడు రాజధానులు ఉండాలంటూ ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఆ క్రమంలో శాసన రాజధాని అమరావతి, న్యాయ రాజధాని కర్నూలు, పరిపాలన రాజధాని విశాఖపట్నం అంటూ ప్రజలను అయోమయంలోకి నెట్టేశారు.

దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనకు దిగారు. తమ విన్నపాలు వినాలంటూ వారు చేసుకున్న విజ్ఞప్తిని సీఎంగా వైఎస్ జగన్ పెడచెవిన పెట్టారు. రైతుల ఆందోళలపై అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారు. రోడ్లపై ఈడ్చుతూ, మహిళలని కూడా చూడకుండా పోలీసు బూటు కాళ్లతో తన్నిస్తూ పైశాచికానందం పొందారు. రాజధానిని తరలించాలనే ప్రయత్నాలను న్యాయస్థానాలు అడ్డుకోవటంతో జగన్ పాచికలు పారలేదు.

అమరావతి రైతుల్ని అత్యంత ఘోరంగా వేధించిన జగన్ రెడ్డి,, నేడు వారికి న్యాయం జరగడం లేదని ఆయన మాట్లాడటం అంటే.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లే. ఆయన ఇప్పుడు అమరావతి రైతులకు న్యాయం గురించి మాట్లాడుతున్నారు. రెండో విడత భూసమీకరణ ఎక్కడ విజయవంతం అవుతుందో అని ఆయన కంగారు పడుతున్నట్లుగా ఉన్నారు. జగన్ రెడ్డిని నమ్మి ఒక్క ఎకరా భూమి ఇచ్చేవాళ్లు ఉండరు. కానీ ఈ ప్రభుత్వానికి వేల ఎకరాలు ఇస్తూంటే ఆయన తట్టుకోలేకపోతున్నారు.

2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దాంతో ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాజధాని అమరావతి పనులు వేగం పుంజుకున్నాయి. అలాంటి వేళ.. విజయవాడ, గుంటూరు మధ్య ఏపీ రాజధాని ఉండాలని జగన్ తాజాగా సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. కాగా, తడవకో మాట మారుస్తున్న జగన్ తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

ఐదేళ్ల పాలన తీరును గుర్తించి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా జగన్‌కు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా ఆయన తీరు మారలేదు. అవే కుట్రలు కొనసాగిస్తూంటే.. ప్రజలు కూడా తమకు చేతనైనంత రీతిలో మరోసారి బుద్ధి చెప్పటం ఖాయం.

# హరిత హొటల్స్ ఇకపై హరిత పున్నమి

- పర్యాటకంలో రూ.19 వేల కోట్ల ఎంఓయూలు
- ఉద్యోగులందరికీ అర్హత మేరకు ప్రమోషన్లు
- ప్రతి ఆరేళ్లకు రూ.2 వేలు వేతనం పెంపు
- ప్రమాద బీమా రూ.10 లక్షలు
- 207వ బోర్డు సమావేశంలో తీర్మానం
- ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ

అమరావతి(చైతన్యరథం): ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) 207వ బోర్డు సమావేశం చైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షతన గురువారం ఘనంగా జరిగింది. ఈ సమావేశం అనం తరం బోర్డు డైరెక్టర్లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పర్యాటక శాఖాభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి తీసుకున్న పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలోని హరిత హొటల్స్ పేరును ఇకపై హరిత పున్నమి గా మారుస్తూ బోర్డు నిర్ణయించింది. రాష్ట్రంలోని మొత్తం 67 ఓ అండ్ ఎం ప్రాపర్టీలకు ఈ కొత్త పేరుతో బోర్డులను ఏర్పాటు చేయ నున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి కోసం సుమారు రూ.19,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ అర్హత మేరకు ప్రమోష న్లు కల్పించాలని నిర్ణయించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి ఆరేళ్లకు రూ. 2,000 చొప్పున వేతన పెంపు, ప్రమోషన్లకు అర్హత లేని కాంట్రాక్ట్ ఉద్యోగులకు సైతం రూ.2,000 జీతం పెంచాలని తీర్మానించారు. ఉద్యోగులందరికీ ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు.

**పర్యాటక ప్రాజెక్టులు**

గండికోట, సింహాచలం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.450 కోట్లతో పనులు చేపట్టనున్నారు. త్వరలో జరగబోయే ఆవకాయ్ ఫెస్టివల్ సందర్భంగా చంద్రబాబు చేతుల మీదుగా హౌస్ బోట్లు, ఫ్లోటింగ్ బోట్లను ప్రారంభించనున్నారు. సూర్యలంక బీచ్‌కు అంతర్జాతీయ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు తెచ్చేందుకు చర్యలు వేగవంతం చేశారు. శ్రీశైలం – త్రిపురాంతకం ఆలయ సర్క్యూట్ అభివృద్ధి చేయనున్నారు. వనజంగి, అరకు, డోరకొండ, పాడేరు ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని నిర్ణయించారు. అన్ని ఏపీటీడీసీ హొటళ్లలో సీసీ కెమెరాలు, వైఫై, ఇంటర్కామ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. బెర్మ్ పార్క్ వద్ద మల్టీ పర్పస్ కార్యాలయ భవనం, లేపాక్షిలో అదనపు గదుల నిర్మాణం చేపట్టనున్నారు. గత ఆరున్నర ఏళ్లుగా జరిగిన ఇంజనీ రింగ్ పనులపై జేఎన్టీయూ, ఏఎన్‌యూ ప్రొఫెసర్లతో థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ చెక్ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన బోర్డు డైరెక్టర్లు ఎస్.మునిరత్నం (నగరి), ఇ. జయప్ప (హిందూపురం)లను చైర్మన్ ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో బోర్డు డైరెక్టర్లు వాసిరెడ్డి రాంబాబు, ఇందుకూరి సుబ్బల క్ష్మి, గంటా స్వరూప దేవి, షేక్ ముంతాజ్, కిల్లు వెంకట రమేష్ నాయుడు, కోడలి వినోద్, పకనాటి గౌతమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం నాడు ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు "ప్రజా దర్బార్ " నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గం రాజకీయ చరిత్రలో లేని విధంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా పార్టీ రహితముగా "ప్రజా దర్బారు నిర్వహించడం పట్ల ప్రజల నుండి హర్షాధ్వ రేఖలు వచ్చాయి. గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయి. ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి పట్ల పలువురు అభినందించారు. ముఖ్యంగా కార్యాలయంలో "ప్రజా ధర్బారుకు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు రెవెన్యూలతో పాటు రహదారుల సమస్యలు, విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు, ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. దీనితోపాటు రేషన్ కార్డులు కావాలని పింఛనులు కావాలని, ఇల్లు స్థలాలు కావాలని, గృహ నిర్మాణాలు చేపట్టాలని, వృద్ధులు వికలాంగులు, వితంతువులు.. వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. గత పాలనలో పాలకులు పాలనపై దృష్టి సాధించక సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వము మారడంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అనేక సమస్యలు సామాజిక సాంఘిక సమస్యలపై స్పందించి ఫిర్యాదులు ఇవ్వడం జరిగింది. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు "ప్రజా దర్బారుకు హాజరై ఆయా వినతులు, అందుకోవడంతో నాటి జన్మభూమి కార్యక్రమాలు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మొట్టమొదటిసారిగా, ప్రజల వద్దకు పాలన జ్ఞాపకము వస్తుందని... ప్రజాదర్బారులో ఆయా రెవిన్యూ, విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఐసిడిఎస్, మండల పరిషత్తు, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పలు శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షమానికి పెద్దపీట : గిడ్డి ఈశ్వరి

### ●కుమ్మరపుట్టులో పల్లె పండగ పనుల ప్రారంభోత్సవంలో టీడీపీ పాడేరు ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మ్యాజిక్ డ్రైన్ పైలెట్ ప్రాజెక్టును పాడేరు మండలం చింతల వీధి పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో గురువారం ఈమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ... VB-GRAMGతో సమకూర్చిన సాంకేతికత వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పని అవుతుందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. రూ.60వేలతో నూతన డ్రైన్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక ప్రాంతంలో పర్యటన నిమిత్తం వెళ్ళినప్పుడు మ్యాజిక్ డ్రైన్ గురించి ఆ గ్రామస్తులు చెప్పిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని ఆలోచనతో తొలిసారిగా రాష్ట్రంలో కుమ్మరపుట్టు గ్రామంలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇక్కడే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నందుకు గిరిజనుల తరపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. కొత్త టెక్నాలజీతో విబిజి రాంజీ పనుల్లో పారదర్శకత ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో దొంగ మస్తర్లు వేసి పనులు చేయకపోయినా చేసినట్టు రాసుకునే వారన్నారు. ఈరోజు తీసుకొచ్చిన సాంకేతికతతో పనుల్లో మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దానితోపాటు నవభారత నిర్మాణానికి వికసిత్ భారత్ సాక్షాత్కారానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడితి, బొర్రా విజయ రాణి, రత్నకుమారి, వెంకటరమణ, పార్వతమ్మ, ఏపీవో ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి

గుంటూరు (చైతన్యరథం): నల్లపాడు ప్రాంతంలో నిర్వహించనున్న జాతీయ సరస్ మేళా 2026 కార్యక్రమంలో పాల్గొనేందుకు గుంటూరు విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లోని హెలిప్యాడ్ వద్ద గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రివర్యులు చేపడుతున్న సంక్షమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు తెలుగు యువత సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## మంత్రి అచ్చెన్నాయుడు కృషితో కోటబొమ్మాళికి విద్యా వైభవం

### ● కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల పున: మంజూరుకు ప్రభుత్వం అనుమతి

టెక్కలి (చైతన్యరథం): కొత్త ఏడాది రాగానే కొత్త కానుక వచ్చింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కోటబొమ్మాళి ప్రాంత విద్యార్థులకు ఓ గొప్ప వరం అందించింది కూటమి ప్రభుత్వం. 2014 – 2019 మధ్య కాలంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హయాంలో మంజూరైన డిగ్రీ కళాశాలను తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ ప్రాంత వైసీపీ నాయకులు తీరు కారణంగా.. ఆరోజు నిర్దాక్షిణ్యంగా ముందూ వెనుకా చూడకుండా ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు అవసరం లేదని, అప్పటి ఉన్నతాధికారులను తప్పుదోవపట్టిస్తూ, ఏకపక్షంగా మంజూరయినా కళాశాలను రద్దు చేయించారు. తరువాత 2024 ఎన్నికల్లో కూటమి అనూహ్య విజయంతో డిగ్రీ కళాశాల పునరుద్ధరణ చేసేందుకు (మళ్లీ మంజూరుకు) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుఎ చేసిన కృషి ఫలించింది. ఆ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చెన్న ఇచ్చిన హామీ నెరవేరింది. దీంతో కూటమి ప్రభుత్వంలో మరోసారి టెక్కలికి మంచి ప్రాధాన్యం లభించింది. ఉన్నత విద్యను నియోజక వర్గ విద్యార్థులు అందుకోనున్నారు.ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడుతూ ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్న వైనం తెలిసిందే. ఈ పరంపరకు కొనసాగింపు విద్యకు సమున్నత ప్రాధాన్యం ఇస్తూ.. కూటమి లక్ష్యాల నెరవేర్పులో భాగంగా ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మళ్లీ అనుమతులు సాధించి ప్రతిపక్ష వర్గాలలో వణుకు పుట్టించారు. చదువు ప్రాధాన్యం తెలియని కొందరు విపక్ష నాయకుల స్వార్థ ప్రయోజనాలలో భాగంగా ఇక్కడ కళాశాల అవసరం లేదని చెబితే, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇందుకు భిన్నంగా స్థానిక ఆకాంక్షలకు పట్టంకడుతూ కోటబొమ్మాళి వాకిట డిగ్రీ కళాశాల ఏర్పాటు కలను సాకారం చేస్తూ, అందుకు తగ్గ అనుమతులు ప్రభుత్వం నుంచి తీసుకు వచ్చారు. విద్యార్థుల, తల్లిదండ్రుల మన్ననలు అందుకున్నారు. నియోజవవర్గ విద్యార్థుల కలలు నెరవేర్చారు మంత్రి అచ్చెన్నాయుడునియోజవవర్గ విద్యార్థుల కలలు నెరవేర్చారు మంత్రి అచ్చెన్న. జగన్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా రద్దు చేసిన డిగ్రీ కళాశాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసేలా ఇందుకు తగ్గ సాంకేతిక అనుమతులు పాలన సంబంధ అనుమతులు సాధించారు మంత్రి అచ్చెన్న. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఆర్సీ నూతన భవనానికి ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శంకుస్థాపన



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, జియ్యమ్మవలస మండల కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ నిధులు రూ.53 లక్షలతో నిర్మించనున్న ఎంఆర్సి (మండల వనరుల కేంద్రం) నూతన భవన నిర్మాణానికి గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఓ కురుపాం శాసనసభ్యురాలు గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యా మౌలిక వసతుల బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎంఆర్సి భవనం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యా ప్రణాళికల అమలు మరింత సమర్థవంతంగా జరిగి, విద్యార్థుల అభ్యాస ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు దాసరి రామారావు, ఒట్టిగెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్ సత్యంనారాయుడు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్ మూర్తి నాయుడు, టి.ఎ.సి సభ్యులు కృష్ణబాబు, బీజేపురం పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సోములు, మాజీ మండల కన్వీనర్ పల్లా రాంబాబు, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, జనసేన నాయకులు పెంట శంకరరావు, ఎంపిడిఓ, మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థకు సంస్కరణలు

### ● ప్రజల ఆస్తులకు భరోసా కల్పిస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అరకు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు తీసుకువచ్చి ప్రజలకు తమ భూములపై సంపూర్ణ భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, సుకూరు పంచాయతీ బిరిసింగి గ్రామంలో ఏర్పాటు చేసిన మన భూమి ఉ మన హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సంస్కరణలు, రీ-సర్వే ప్రక్రియ, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై విస్తృతంగా వివరించారు. ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం రూపొందించిందని, ఎలాంటి లోపాలు లేకుండా రీ-సర్వే పూర్తైన 7,200 గ్రామాల పరిధిలోని 23 లక్షల మందికి ఈ నెల 9వ తేదీ వరకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ చర్యతో రైతులు, భూస్వాములకు వారి ఆస్తులపై నమ్మకం, భరోసా మరింత బలపడిందన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆస్తులపై రాజకీయ నేతల ఫొటోలు ముద్రించిందని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులపై రాజకీయ బొమ్మలు, స్టిక్కర్లు ఉండకూడదనే ఉద్దేశ్యంతో కొత్త పాస్ పుస్తకాలను రూపొందించిందన్నారు. ఇది ప్రజల ఆస్తి హక్కులను గౌరవించే ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వేఽ1.0 వల్ల అనేక భూ వివాదాలు తలెత్తాయని, వాటిని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి 6,688 గ్రామాల్లో వచ్చిన 2,79,712 అర్జీలను 100 శాతం పరిష్కరించిందన్నారు. రైతులకు భారం కాకుండా జాయింట్ ఎల్పీఎమ్ సబ్ డివిజన్ ఫీజును కూడా మాఫీ చేశామని తెలిపారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా రైతులను భాగస్వాములుగా చేసుకుని రీ-సర్వేఽ2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు దశల్లో 1,376 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందని, 2027 నాటికి ఎలాంటి భూ వివాదాలు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల జారీతో మరింత భరోసా కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట డిప్యూటీ తహసీల్దార్, సుకూరు సర్పంచ్ సత్యవతి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, అందిబా సర్పంచ్ సత్యనారాయణ, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, బొడ్డ పుట్టు సర్పంచ్ బాలన్న ఎంపీటీసీ కొమ్మ రమ, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

**●ఎంపీ కేశినేని శివనాథ్ సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ**

**●పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యేలు ఎమ్.ఎస్.రాజు, నక్కా ఆనందబాబు**



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలోని 154 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు తన సొంత నిధులతో ఎంపీ కేశినేని శివనాథ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యేలు ఎమ్.ఎస్.రాజు, నక్కా ఆనందబాబు ప్రశంసించారు. ఎన్టీఆర్ జిల్లాలోని 154 ప్రభుత్వ పాఠశాలలకు తన సొంత నిధులతో 8 క్రీడలకు సంబంధించిన క్రీడావస్తువులతో క్రీడా వికాసం పేరుతో స్పోర్ట్స్ కిట్స్‌ను నియోజకవర్గాల వారీగా ఎంపి కేశినేని శివనాథ్ అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గంలోని 25 ప్రభుత్వ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఉక్కు కళావేదికలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు ఎమ్.ఎస్.రాజు, నక్కా ఆనంద్ బాబు పాల్గొనగా, అతిథులుగా ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డి.వై.ఈ.వో శ్యామ్ సుందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ జిల్లాలోని విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించటంతో పాటు, క్రీడల్లో నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన వసతులు, మౌలిక సదుపాయాలకు సంబంధించి అండగా వుండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యాశాఖలో వినూతన్న మార్పులకు శ్రీకారం చుట్టారని, మెగా పెరెంట్స్ టీచర్ మీటింగ్, విద్యార్థులకు చదువు భారంగా కాకుండా సులువుగా అర్థం అయ్యేందుకు యాప్స్ తీసుకురావటం జరిగిందన్నారు.

అంతకు ముందు ఎమ్మెల్యేలు ఎమ్.ఎస్.రాజు, నక్కా ఆనందబాబు, శ్రీరాం రాజగోపాల్, కెడిసిసి చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యం మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితేనే లభిస్తుందని అందుకోసం విద్యార్థులు నిరంతరం సాధన చేయాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్టీఆర్ జిల్లాలోని 154 ప్రభుత్వ పాఠశాలల మైదానాలు డెవలప్ చేయటంతోపాటు, స్పోర్ట్స్ కిట్స్ అందించిన ఎంపి కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యల పరిష్కారం




చింతలపూడి (చైతన్యరథం): శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గురువారం స్థానిక సీవిపీపీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ వేదిక ద్వారా అనేకమంది తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి శుక్రవారం సివిపీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిరంతరయంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలు సమస్యలను నిర్భయంగా తమ దృష్టికి తేవడం ద్వారా తాను అధికారులతో చర్చించి వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వెల్లడించారు.

# క్రైస్తవ సమాజానికి అండగా ఉంటా

## : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు పార్లమెంటు పరిధిలో క్రైస్తవ సోదరులకు, పాస్టర్లకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ఏలూరు పట్టణంలో గురువారం జరిగిన పాస్టర్ల సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన ఎంపీ... కుల మతాలకు అతీతంగా తనను గెలిపించిన ప్రజలకు, తన కోసం ప్రార్థనలు చేసిన పాస్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు శ్మశాన వాటికల కొరత ఉందని కొందరు పాస్టర్లు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్రైస్తవ శ్మశాన వాటికల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని, ఈ ఏడాది చివరినాటికి భూములు గుర్తించి పనులు మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ కొడాలి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏది కావాలని అడిగినా ఇచ్చే ఎంపీ దొరకటం ఏలూరు ప్రజల అదృష్టమన్నారు. జిల్లాలోని పాస్టర్లనందరినీ కలిపి మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది జీతభత్యాల సమస్యను పరిష్కారిస్తాం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎస్కేవిటి డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది జీతభత్యాల సమస్యను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఎస్కేవిటీ కళాశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ని సదరు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు వారి పెండింగ్ జీతాలు క్లియర్ చేయించాలని కోరారు. హితకారిణి సమాజం నుండి ఎస్కేవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గవర్నమెంట్‌లో కలిసినప్పుడు ఆ మధ్యకాలంలో దాదాపు 49 రోజులు జీతాన్ని పార్ట్ టైం అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బందికి హితకారిణి సమాజం చెల్లించాల్సి ఉందని వివరించారు. హితకారిణి సమాజంలో పనిచేసే అన్ని కళాశాలలకు జీతం అనేది ఎప్పుడూ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేదా అసిస్టెంట్ కమిషనర్ వారు మాత్రమే గత కొన్ని సంవత్సరాలగా ఇస్తూ ఉన్నారని, అందుచేత ట్రస్ట్ బోర్డు యొక్క నిర్ణయాన్ని ఆధారంగా పెండింగ్‌లో ఉన్నటువంటి 49 రోజుల జీతభత్యాలను కరస్పాండెంట్ అనగా అసిస్టెంట్ కమిషనర్ ఇవ్వాల్సి ఉందని వివరించారు. అధ్యాపక సిబ్బందికి 7,21,727/- కాగా, అధ్యాపకేత్ర సిబ్బందికి 5,98,584 /- మొత్తం 13,20,311 రూపాయలు పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరారు. వారి విన్నతిపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పెండింగ్ జీతాలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం... విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వరం : ప్రత్తిపాటి పుల్లారావు

**● రాష్ట్ర విద్యారంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్నదే లోకేశ్ లక్ష్యం**

**● ప్రధానోపాధ్యాయులు, ఎం.ఈ.వోల శిక్షణా తరగతుల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం విద్యార్థినీ, విద్యార్థులు.. ఉపాధ్యాయులకు వరమని, రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం ద్వారా ఏపీ విద్యారంగాన్ని లోకేశ్ దేశానికే మార్గదర్శిగా నిలుపుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సమర్థుడు, యువకుడైన మంత్రి ఆలోచనలు.. చురుకుతనాన్ని అందిపుచ్చుకుని రాష్ట్ర విద్యార్థులు ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు రాబట్టి, జాతీయస్థాయిలో ఏపీకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శక్తివంచన లేకుండా పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. గురువారం స్థానిక శారదా జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల శిక్షణా తరగతుల్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**మెగా డీఎస్సీ నిర్వహణతో లోకేశ్ సమర్థత తెలిసొచ్చింది**

ప్రభుత్వ పాఠశాలల్ని మోడల్ స్కూళ్లుగా మార్చడం.. అధునాతన మౌలిక వసతుల కల్పన, విద్యా బోధనలో నాణ్యతను పెంపొందించేందుకు లీప్ వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టడంలో లోకేశ్ సఫలీకృతులు అయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. మెగా డీఎస్సీ నిర్వహణతోనే లోకేశ్ సమర్థత ఏమిటో అందరికీ తెలిసొచ్చిందన్నారు. భవిష్యత్‌లో ఏఐ పరిజ్ఞానంపై కూడా విద్యార్థుల్లో అవగాహన పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో నియోజకవర్గం, రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు, ఎం.ఈ.వోలు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యార్థుల ఆలోచనలు, అభిరుచిని పసిగట్టి, వారిని తీర్చిదిద్దడంపైనే ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉన్నందునే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతోందని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉండటానికి వీల్లేదని, విద్యాబోధనతో పాటు, పాఠశాలల అభివృద్ధిలోనూ ఉపాధ్యాయులు చురుగ్గా స్పందించాలని ప్రత్తిపాటి సూచించారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచే నియోజకవర్గ విద్యార్థికి రూ.లక్ష నగదు ప్రోత్సాహకం అందిస్తామని, సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని ఘనంగా సన్మానిస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీ డ్రామాలు చూస్తే..

## "దొంగే.. దొంగ దొంగ" అన్నట్లు ఉంది

**●వైసీపీ విషప్రచారాన్ని ప్రజలు నమ్మరు...అమరావతి పనులు ఆపలేరు**

**●మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




విజయవాడ (చైతన్యరథం): వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రెడిట్ చోరీ డ్రామాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, "దొంగే.. దొంగ దొంగ" అన్నట్లు ఆయన వ్యవహారం ఉందని టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. గొల్లపూడిలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆపలేరని స్పష్టం చేశారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన సాక్షి పత్రిక, ఛానల్ విషప్రచారానికి తెరదించాలని డిమాండ్ చేశారు. అమరావతిలో జరుగుతున్న వాస్తవ పనులను పరిశీలిస్తే వైసీపీ అబద్ధాలు బయటపడతాయని పేర్కొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక అర్హత జగన్‌మోహన్ రెడ్డికి లేదని ఉమ మండిపడ్డారు. గత టిడిపి హయాంలో ఇరిగేషన్ రంగంలో రూ.68 వేల కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ పాలనలో ఐదేళ్లలో దాని సగమైనా ఖర్చు పెట్టారా? అని ప్రశ్నించారు. మచ్చుమరి ఎక్కడ ఉందో జగన్‌కు తెలుసా? 800 అడుగుల లోతులో నుంచే రాయలసీమకు నీళ్లు తీసుకురావచ్చని వైసీపీ నేతలకు తెలుసా? అంటూ ఆయన సవాల్ విసిరారు. రాయలసీమ మారుమూల ప్రాంతాలకు కూడా నీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని చెప్పారు. అవుకు ప్రాజెక్టు టెండర్ కాంట్రాక్టర్‌ను అడిగితే వైసీపీ బండారం బయటపడుతుందని ఉమా వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో కాంట్రాక్టు సంస్థపై కక్షగట్టి నాలుగేళ్లపాటు పనులను ఎలా నాశనం చేశారో తాను వివరించాలా? అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టాలన్న వైసీపీ ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేసిన ఉమా, రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన వైసీపీ నేడు అప్పుల గురించి మాట్లాడటం విడ్డూరమని అన్నారు. కొండపై చేసిన పాపాలే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశాయని వ్యాఖ్యానించారు. నేడు మళ్లీ కొండ పవిత్రతను దెబ్బతీయాలని యత్నించి అడ్డంగా దొరికిపోయారని తీవ్రంగా మండిపడ్డారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయ సిబ్బందికి పండుగ కానుక

**◆ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు పారా రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన వస్త్రాల పంపిణీ**



తాడేపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పనిచేసే సిబ్బంది సంక్షేమమే సంస్థకు బలమైన పునాది అని చాలామంది నమ్ముతారు. పండుగల సందర్భాల్లో ఉద్యోగుల ముఖాల్లో చిరునవ్వు నింపేలా కానుకలు అందజేస్తుంటారు. ఆ దిశగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఒక ఆత్మీయ కార్యక్రమం జరిగింది. గురువారం NRI TDP సెల్ ఆధ్వర్యంలో NRI TDP సౌత్ ఆఫ్రికా అధ్యక్షుడు, గన్నవరం నివాసి, పీఆర్‌కే ఫౌండేషన్ ఛైర్మన్ పారా రామకృష్ణ సహకారంతో పార్టీ కేంద్ర కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి పలువురు నేతల చేతుల మీదుగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, టీడీపీ లీగల్ సెల్ సెక్రెటరీ పారా కిశోర్, ఎన్నారై టీడీపీ సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, తెలుగు యువత అధికార ప్రతినిధి బందారు వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. పండుగ వేళ సిబ్బంది కుటుంబాలతో ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో ఈ కానుకలను అందజేసినట్లు పారా రామకృష్ణ మరియు పరుచూరి అశోక్ బాబు తెలిపారు. ఉద్యోగుల శ్రమకు గౌరవం చెల్లించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. గత వారం నూతన సంవత్సరం సందర్భంగా ఇంట్లో రోజువారీగా ఉపయోగించే సరుకులను మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు అందించారు.

## నేటి అభినవ పూలే చంద్రబాబు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఆదర్శనగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సరస్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో కలిసి మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సరస్ మేళాకు తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని, ఈ కార్యక్రమం ద్వారా గుంటూరు నగరం ఒక మినీ ఇండియాలా దర్శనమిస్తోందని పేర్కొన్నారు. ఈ మేళా కేవలం వస్తువుల ప్రదర్శన మాత్రమే కాదని, భారతదేశ గ్రామీణ ఆత్మకు ప్రతిరూపం అని అన్నారు. మహిళా ఆర్థిక ఎదుగుదలే కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి పునాది అని, మహిళా సాధికారత మాటల్లో కాదు చేతల్లో కనిపించాలని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాలు ఈరోజు కోట్లాది మహిళలకు శక్తినిస్తున్నాయని కొనియాడారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి ప్రారంభించిన సంస్కరణల వారసత్వాన్ని కొనసాగిస్తూ, చంద్రబాబునాయుడు మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా, గౌరవంగా నిలిచే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారని అన్నారు. చిన్న పొదుపు సంఘాలుగా ప్రారంభమైన డ్వాక్రా ఉద్యమం నేడు ఆంధ్రప్రదేశ్‌లో 20 వేల కోట్ల రూపాయలకు పైగా పొదుపులతో దేశానికే ఆదర్శంగా నిలవడం ముఖ్యమంత్రి ఘనత అని చెప్పారు. ప్రతి డ్వాక్రా సోదరి సంవత్సరానికి కనీసం లక్ష రూపాయల ఆదాయం పొందాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని, రాబోయే కాలంలో 1.75 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహం మరువలేనిదని, మొదటిసారి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ధైర్యమే తనను ముందుకు నడిపించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భావోద్వేగంగా గుర్తు చేశారు.

## ఐటీడీపీ లోగో టీ షర్ట్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు ఎమ్. చైతన్య, డిజైన్ చేయించిన ఐటిడిపి లోగో టీ షర్ట్‌ను దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్ మీరాతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఐటిడిపి లోగో టీ షర్ట్ ఆవిష్కరణ అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ టీ షర్ట్ పై సంతకం చేశారు. సీఎం చంద్రబాబు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు బాగా కృషి చేయాలని సూచించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఐటిడిపి ను మరింతగా బలోపేతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భోగవల్లి రమేష, క్లస్టర్ ఇన్చార్జ్ ప్రభ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**◆ఎస్సీ రైతులకు డ్రిప్పు సేద్యం పరికరాలు ఉచితం..**

**◆ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తుందని, రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ఆధ్వర్యంలో గురువారం వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు షెడ్యూల్ కులాలకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా చీఫ్ విప్ జీవీ ముఖ్య అతిథిగా హాజరై ఎస్సీ రైతులకు బ్యాటరీ పవర్ స్ప్రేర్లు, కార్ బాలిన్ పట్టలు, మట్టి పరీక్ష కిట్లులు, వరి, మొక్కజొన్న విత్తనాలను అందజేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మురళి అధ్యక్షతన జరిగిన సదస్సులో చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ... వినుకొండ నియోజకవర్గంలోని షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేయటం సంతోషకరమన్నారు. సూక్ష్మ సాగునీటి పథకం క్రింద బిందు, తుంపర్ల పరికరాలను ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు 100% కల్పించి ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఐదు ఎకరాల లోపు ఎస్సీ ఎస్టీ సన్న చిన్న కారు రైతులకు ఉచితంగా పరికరాలను సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ICAR రైస్ రీసెర్చ్ సైంటిస్టులు తీసుకొచ్చిన వరి వంగడం ద్వారానే నేడు ఎకరానికి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుందన్నారు. గతంలో ఎకరానికి 10 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చేదని, నేడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సైంటిస్టులు తీసుకొచ్చిన వరి వంగడాల ద్వారా దిగుబడి పెరిగి 40 బస్తాలు వస్తుందన్నారు. రీసెర్చ్ సమస్త వారు దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ ఆహార భద్రతకు రైతు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సైంటిస్టుల సలహాలు సూచనలు రైతులు విధిగా పాటించి మంచి దిగుబడును సాధిస్తూ, ఆర్థిక ప్రగతి సాధించాలని ఆయన కోరారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు వచ్చే పంట సాగు వైపు రైతులు ముగ్గు చూపాలని సూచించారు. ఉద్యానవన పంటలు మంచి లాభాలు ఉన్నాయి సమకూరుస్తుందని, పండ్లు, కూరగాయలు తదితర హార్టికల్చర్ పంటల సాగువలన రైతు ఆర్థిక ప్రగతి సాధించవచని తెలిపారు. ఇవ్వచ్చుగా వర్గంలో ఎస్సీ, ఎస్టీ రైతులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నూరు శాతం రాయితీ బిందు సేద్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని పండ్ల తోటల సాగు చేసి అధిక దిగుబడితో మంచి లాభాలు పొంది ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలకు రాయితీలు పథకాలు ప్రవేశపెట్టిందని రైతులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన ICAR సైంటిస్టులను ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి రవికుమార్, ఐదు మండలాల ఏవోలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి కార్యకర్తలే బలం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**●ప్రజా వేదిక కార్యాలయంలో ఘనంగా జరిగిన... ఉత్తమ కార్యకర్తల సత్కార కార్యక్రమం**

**●45మంది ఉత్తమ కార్యకర్తలకు... ప్రశంసా పత్రాలతో సత్కరించిన ఎమ్మెల్యే రాము**



గుడివాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, వారి కృషితోనే పార్టీ పటిష్టంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఉత్తమ కార్యకర్తలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం సంతోషకరమన్నారు. గుడివాడ టీడీపీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తల సత్కార కార్యక్రమం గురువారం ఉదయం ఘనంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలో ఎంపికైన 45 మంది ఉత్తమ కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ అభినందనలతో కూడిన ప్రశంసా పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే రాము... శాలువా పూలమాలలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... కార్యకర్తల అభిమతం మేరకే పార్టీ ముందుకు సాగుతుందన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని అన్నారు. నిబద్ధత క్రమశిక్షణ ప్రజల కోసం పోరాడే తత్వాలను అన్న ఎన్టీఆర్, చంద్రబాబు మొదటి నుండి మనందరికీ నేర్పారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా టీడీపీ కార్యకర్తలు ప్రజల తరఫున పోరాడతారని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. పోరాడే తత్వం టీడీపీ కార్యకర్తల డిఎన్ఎలోనే ఉందన్నారు. టీడీపీలో కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తల సంక్షేమానికి టీడీపీలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశారని, రానున్న రోజుల్లో మంచి కార్యక్రమాలు కార్యకర్తల కోసం రానున్నట్లు ఆయన చెప్పారు. సుపరిపాలనలో కార్యక్రమంలో ఎవరైతే నూరు శాతం పనిచేశారో వారిని పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. మిగిలినవారు మరింత పూర్తిగా పనిచేసి మరింత ఎక్కువ మంది గుడివాడ నుండి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ నందివాడ మండలాల టీడీపీ అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, టీడీపీ నాయకులు చేకూరు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గొరిపర్తి సుబ్బారావు, పండ్రాజు సాంబయ్య, కార్పొరేషన్ల డైరెక్టర్లు సాయన పుష్పవతి, మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, తెలుగు మహిళలు టీడీపీ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని మిర్చియార్డ్ వద్ద జరుగుతున్న “అఖిల భారత డ్వాక్రా బజార్ ఉ సరస్ 2026” కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ. అఖిల భారత డ్వాక్రా బజార్ సరస్ 2026” పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించారు. డ్వాక్రా వంటి విప్లవాత్మక వ్యవస్థను ప్రవేశపెట్టి, మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాదులు వేసిన దూరదృష్టి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.

# యువతకు క్రీడా సామాగ్రి, దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి

●బుచ్చి మండల యువకులకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలిబాల్ కిట్లు

●కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందజేత



కోవూరు (చైతన్యరథం): యువతలో క్రమశిక్షణకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేవుట్‌లోని ఆమె నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బుచ్చిరెడ్డిపాళెం మండల యువతకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలీబాల్ కిట్లు మరియు కొడవలూరు మండలం చంద్రశేఖరపురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదగగలరని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడా మైదానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. స్పోర్ట్స్ కిట్లు అందుకున్న యువకులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంగ వైకల్యంతో నడవలేని తనకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ అందించి జీవనోపాధికి దారి చూపారంటూ చంద్రశేఖర పురం గ్రామానికి చెందిన లాలం మాల్యాద్రి అనే దివ్యాంగుడు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మండల టీడీపీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, సాగునీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణ, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, చేనేత సంఘం నాయకులు కె.వి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌వి అవకాశవాది రాజకీయాలు... స్థిరత్వం లేని చర్యలు

● మండిపడ్డ టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు (చైతన్యరథం): వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డివి అవకాశవాది రాజకీయాలు అని ఆయనకు స్థిరత్వం లేదని ఎదుటువారిపై బురదచల్లి పబ్బంగడుపుకోవడమే పనిగా పెట్టుకున్నారని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నరేంద్రకుమార్ మీడియాతో మాట్లాడుతూ... అమరావతి రాజధానిపై జగన్ మరోసారి విషచిమ్మే ప్రయత్నం చేస్తున్నారని, రైతుల త్యాగాల ఫలితమే అమరావతి రాజధాని నిర్మాణం అని అన్నారు. వైసీపీ హయాంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిన జగన్... నేడు మరోసారి రాజధానిపై అసత్య ప్రచారం చేస్తూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమరావతిపై జగన్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అప్రజాస్వామికమని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిపై, పార్లమెంటులో చట్టబద్ధ ప్రక్రియలు ముందుకు సాగుతున్న కీలక సమయంలో జగన్ అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. "నదీ గర్భంలో రాజధాని నిర్మాణం" వంటి పూర్తిగా అసత్యమైన వ్యాఖ్యలు సిగ్గుచేటు, ఇలాంటి వ్యాఖ్యలు చేసి కేంద్రానికి, సుప్రీం కోర్టుకు తప్పు సంకేతాలు పంపే కుట్రను జగన్ మోహన్ రెడ్డి మళ్లీ పునరావృతం చేయడం దారుణమన్నారు. రాజధాని ప్రాంతం నదీ గర్భం కాదని, దానికి సంబంధించిన ప్రతి అధ్యయనం సాక్ష్యమేనని జగన్‌కు తెలిసి కూడా పదే పదే అమరావతి మీద కుట్రలు చేడయం హేయమైన చర్య అని అన్నారు. ఒకప్పుడు "రాజధాని అనే పదమే ఎక్కడా లేదంటూ... సీఎం కూర్చునే చోటే రాజధాని" అని చెప్పిన వ్యక్తి, ఇప్పుడు మరోసారి అదే మాటల్ని మార్చి మాట్లాడటం ఆయన ద్వంద్వ వైఖరి, అస్థిరత, అమరావతి వ్యతిరేకతకు నిదర్శనమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర మండిపడ్డారు. అమరావతిని 'సో కాల్డ్ క్యాపిటల్ అని పిలవడం, అక్కడి 29 గ్రామాల రైతుల భావాలను మాత్రమే కాదు 5కోట్ల ప్రజలను అవమానించడమేనని, ఇది జగన్ మోహన్ రెడ్డి నీచ రాజకీయ సంస్కృతికి ప్రతిబింబమన్నారు. కొద్ది నెలల క్రితమే సజ్జలతో అమరావతి రాజధానిగా ఉండడంలో ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పించి మళ్ళీ కొద్ది కాలంలోనే మాట మార్చడం, రాజధానిపై జగన్‌కి ఏ విధమైన స్థిరత్వం లేదని మరోసారి నిరూపిస్తుంది. ప్రజలు 2019 నుంచి ఎదుర్కొన్న బాధ, అమరావతి రైతులు చేసిన అనేక పోరాటాలు, హైకోర్టు ఇచ్చిన తీర్పులు ఇవన్నీ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నిలిచిన వాస్తవాలు. అందుకే ఆయన మళ్లీ అబద్ధాలతో రాజధాని అభివృద్ధికి ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అమరావతిని సంపూర్ణ రాజధానిగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంది. రాష్ట్ర భవిష్యత్తుతో చెలగాటమాడే హక్కు ఏ ఒక్కరికి లేదు, సహించే అంశం కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పును ఆయన ఇంకా అర్థం చేసుకోలేదన్నది ఈ వ్యాఖ్యలతో స్పష్టమైంది. జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. అని ధూళిపాళ్ళ వ్యాఖ్యానించారు.

# డ్వాక్రా ఉద్యమానికి రూపకర్త సీఎం చంద్రబాబు : ఎంపీ పెమ్మసాని

● గుంటూరులో సరస్ మేళా ప్రారంభించడం రాష్ట్రానికి గర్వకారణం

గుంటూరు (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గుంటూరులో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన SARAS aajevika మేళా – 2026ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరులో ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గుంటూరులో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సరస్ మేళా గ్రామీణ మహిళల శక్తి, స్వయం ఉపాధి సామర్థ్యం, నాయకత్వ ప్రతిభకు ప్రత్యక్ష నిదర్శనమని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. "డ్వాక్రా ఉద్యమానికి రూపకర్త, శిల్పి, మార్గదర్శి అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 1994లో దీనిని ఒక సామాజిక ఉద్యమంగా మలిచి, ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి మోడల్‌గా నిలిపారు. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరై, గుంటూరులో సరస్ మేళాకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి నిబద్ధతకు గుంటూరు ప్రజల తరపున కృతజ్ఞతలు. దేశ నలుమూలల నుంచి వచ్చిన ఎస్‌జీహెచ్ మహిళలు ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ ఒక విజయ గాథగా, కష్టాలను అవకాశాలుగా మార్చుకున్న కథగా నిలుస్తోంది. మహిళలకు మార్కెటింగ్, ప్యాకేజింగ్, స్కిల్లింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి అంశాల్లో మరింత మద్దతు అందించేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఢిల్లీ వెలుపల తొలిసారిగా గుంటూరులో జాతీయ స్థాయి సరస్ మేళాను నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం. ఈ మేళా ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. గుంటూరు ప్రజలు కుటుంబాలతో కలిసి సరస్ మేళాను సందర్శించి, మహిళా ఉత్పత్తులను ప్రోత్సహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి." అని కేంద్ర మంత్రి పెమ్మసాని కోరారు.



# కావలి అభివృద్ధికి అమరావతిలో మూడు రోజులుగా బిజీగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

● నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): కావలి నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని గత మూడు రోజులుగా అమరావతిలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి. నియోజకవర్గానికి అవసరమైన పలు అభివృద్ధి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అమరావతి సెక్రటేరియట్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పలు రోడ్ల అభివృద్ధి పనులపై వివరమైన వినతిపత్రాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి అందజేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా రోడ్ల అభివృద్ధి అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న రహదారుల అభివృద్ధి జరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ విషయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ, కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం తప్పకుండా అందుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజల తరపున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బురద జల్లడంలో సాక్షి దినపత్రిక దిట్ట



నెల్లూరు (చైతన్యరథం): బురద జల్లడంలో సాక్షి దినపత్రిక దిట్ట అని పేదలకు అందే వైద్యంపై కూడా సాక్షి దినపత్రిక అవాస్తవాలు ప్రచురించడం సిగ్గుచేటు అని నెల్లూరు నగర ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు సాక్షి వార్తలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గురువారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 108,104 వాహనాలను టీడీపీ నాయకుఉల పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై బురదచల్లడమే సాక్షి దినపత్రిక అలవాటుగా మారిపోయిందని, జిల్లాలో ప్రజలకు ఎన్ని అవసరమో అన్ని 108, 104 వాహనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు దుష్ప్రచారాలను నమ్మొద్దని వాస్తవాలు గ్రహించాలని టీడీపీ నేత రూప్ కుమార్ యాదవ్ అన్నారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం సాక్ష దినపత్రిక అలవాటుగా మారిపోయిందని, 108,104 వాహనాలపై దుష్ప్రచారం చేయడం ఖండిస్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం అన్ని విధాలుగా ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు అండగా నిలిచిందని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు భూములు రాజధాని కోసం ఇస్తున్నారు : భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి రాజధాని పరిధిలోని పెదమద్దూరులో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను రాష్ట్ర మంత్రి పి.నారాయణతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలో ల్యాండ్ పూలింగ్ కాంపిటెంట్ అథారిటీ కార్యాలయాన్ని మంత్రితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఒక గంటలో 313 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌కు ఇస్తూ అంగీకార పత్రాలు అందించడం శుభపరిణమమని అన్నారు. పెద్దమద్దూరులో మొదటి రోజే 30 శాతం భూమిని రైతులు ప్రభుత్వానికి అందించారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ఉన్న నమ్మకంతోనే రైతులు ముందుకొస్తున్నారని అన్నారు. ఎండ్రాయి గ్రామంలో ఒక్క గంటలోనే 403 ఎకరాల భూమి ల్యాండ్ పూలింగ్‌కు రైతులు ఇచ్చారని అన్నారు. 2014–19లో లే అవుట్ ప్లాన్, మాస్టర్‌ప్లాన్, రోడ్లు డిజైన్ చేయడానికి ఆలస్యం అయిందని, రాజధాని అమరావతికి తాను అనుకూలమని అసెంబ్లీలో చేయి ఎత్తిన జగన్ అనంతరం మాట మార్చి మూడు ముక్కులాట ఆడారని కాబట్టే ప్రజలు మొన్నటి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. టెంపుల్ టౌన్ అయిన అమరావతి మండలాన్ని రాజధాని రాజధాని భాగం చేయడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని అభివృద్ధి చెంది మా భవిష్యత్తు తరాలు అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు.

# అసలైన రాయలసీమ ద్రోహి జగన్మోహన్‌రెడ్డి

**●ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి మండిపాటు**



కర్నూలు (చైతన్యరథం): అసలైన రాయలసీమ ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ... వైసీపీ కుట్రలు అసత్య ప్రచారాలను చేయుటకు మాత్రమే ఆ పార్టీ పెట్టుకోవడం జరిగిందని ఆ పార్టీ దిగజారుడుతనానికి ప్రతీకని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ మాదిరిగా రప్పా రప్పా టీడీపీ విధానం కాదని, దౌర్జన్యాలు, బెదిరింపులు టీడీపీ సంస్కృతి కాదని, ప్రజల తీర్పును గౌరవిస్తూ ప్రజలకు సేవ చేయడమే టీడీపీ అజెండా అని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనను మరియు ఎన్డీఏ ప్రభుత్వ పాలన చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేయడమే వైసీపీ ప్రభుత్వం యొక్క ధ్యేయమని ఈ సందర్భంగా తెలియజేస్తూ రాయలసీమ ప్రాంతాలకు మధ్య చిచ్చు పెట్టి నీటిలో మంటలు రేపే విధంగా వైసీపీ పనులు ఉన్నాయని ప్రజలు గమనిస్తున్నారని, వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబునాయుడు నీటి ప్రాజెక్టులు ఏ రకంగా తీసుకుని వచ్చారో అందరికీ తెలుసని రాయలసీమ ప్రాంతానికి మరియు రైతాంగానికి నీటిని ఎన్ని టీఎంసీలలో వదిలారు అలాగే హంద్రీనీవా ద్వారా మడకశిర కుప్పానికి రాని నీటిని భగీరథుడిలాగా తీసుకొని వెళ్లి అక్కడి ప్రజలకు రైతాంగానికి నీటిని సరఫరా చేసే ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే ఆ ఘనత దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిన వైసీపీ



పుట్టపర్తి (చైతన్యరథం): రైతుల భూమికి పూర్తిహక్కులు కల్పించి వాటికి భద్రత కల్పించేందుకే ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు.కొత్తచెరువు మండలం ఎర్రబెల్లి పంచాయతీలోని పకీరప్ప పల్లి లో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వంలో రెవిన్యూ రికార్డుల్లో జరిగిన తప్పిదాల వల్ల రైతులకు సంబంధించిన భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అంతేగాకుండా జగన్ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చి రైతులను మరింత ప్రమాదంలోకి తీసుకుపోయే విధంగా జీవో తీసుకొచ్చారన్నారు. ఎన్నికలకు ముందు ఈ జీవోను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే రెండవ సంతకం తోనే వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి రైతులకు సంబంధించిన అన్ని హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు పెన్షన్లు సంక్షమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపరీ పాలనను అందిస్తున్నారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లకు నెలకు 18.34 కోట్ల రూపాయలను 34 495 మంది లబ్ధిదారులకు ప్రతినెల మంజూరు చేస్తున్నామని ఏడాదికి 184 కోట్లు పెన్షన్ల రూపేనా డబ్బులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. మన పుట్టపర్తి నియోజకవర్గంలో 18 మాసాల్లోనే 25 కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు అంతేకాకుండా సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో 19 రహదారుల నిర్మాణానికి సుమారు రూ. 34 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అందుకు పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దాదాపు రూ.4 కోట్లు నిధులు మంజూరు చేశారని గుర్తు చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్యబా సత్య సాయిబాబా జయంతి ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి ఎంతోమంది ప్రముఖులు ,వీఐపీలు, వివిఐపీలు మన పుట్టపర్తి ప్రాంతానికి రావడం జరిగిందని దీంతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పామనీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా వెల్లడించారు. ప్రజల మద్దతుతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

# దోచుకోవడం... బుకాయించడమే కాకాణి పని

**●కారుకూతలు కూయడం ఆయనకు అలవాటుగా మారిపోయింది... మండిపడ్డ సోమిరెడ్డి**



సర్వేపల్లి (చైతన్యరథం): దోచుకోవడం... బుకాయించడమే వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి తెలిసిన విద్య అని, కారుకూతలు కూయడం ఆయనకు అలవాటుగా మారిపోయిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ విచారణ ఎలాంటి సందర్భాల్లో వేస్తారో కూడా తెలియని కాకాణి తానో గొప్ప వ్యక్తినని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాకాణి లాంటి వ్యక్తుల కూతలు పట్టించుకుంటే అభివృద్ధికి ఆటంకమే తప్ప మరోకటి కాదన్నారు. కోట్లాది రూపాయుల సీఎస్ఆర్ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని కానీ ఈ విషయంలో వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తమపై ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన పనుల్లో అవినీతి జరుగుతుందని ఆరోపిస్తున్న వారు వాటికి ఆధారాలు చూపించాలన్నారు. ఆధారాలు లేకుండా సీబీఐ విచారణ అడిగితే సరిపోదని, కాకాణికి ఆ డిగ్రీలు, పీ.హెచ్,డీలు ఎలా వచ్చాయో దేవుడికే తెలియలన్నారు. తాను చేసిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తమపై ఆరోపణలు చేస్తున్నాడని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా దోచుకున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ రోజు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. “ఒక మాట మాట్లాడితే కొంచెమైనా సిగ్గు, శరం, వ్యక్తితం, సంస్కారం ఉండాలి. ఆ లక్షణాలేవి కాకాణిలో మచ్చుకు కూడా లేవు. కాకుటూరు గ్రామస్తులు ముఖాన కొట్టినా సిగ్గులేకుండా శివాలయం భూములంటూ కూస్తున్నాడు. సీబీఐ విచారణ ఏ పరిస్థితుల్లో వస్తుందో తెలియని సన్నాసులు వైసీపీలో ఉండటం దురదృష్టకరం. కూటమి ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి ఒక్క ఇరిగేషన్ పని అయినా చేయకుండా బిల్లు చేయించామని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం. అవినీతి ఎక్కడ జరిగిందో చూపించాలని మా పొదలకూరు మండల నాయకులు సవాల్ విసిరితే వైసీపీ బ్యాచ్ పత్తా లేకుండా పోయింది. ఒకటికి రెండు రోజులు సవాల్ విసిరి అక్కడే కూర్చున్నా ఆ దరిదాపుల్లోకి కూడా రాలేదు. గుడ్డ కాల్చి ముఖాన వేయడం, నిరూపించకపోవడం కాకాణి అండ్ బ్యాచ్‌కు మొదటి నుంచి అలవాటే.” అని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

# ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

**●రామగిరిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**●క్వింటాల్ రూ.8వేలతో కొనుగోలు చేస్తున్నామన్న సునీత**

**●గిట్టుబాటు ధరలు లేకుండా రైతు నష్టపోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వెల్లడి**



రాప్తాడు (చైతన్యరథం): రైతులకు ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు అదుకుంటున్నారని.. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ వ్యవసాయశాఖల అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేరుశెనగకు అంతర పంటగా, ప్రత్యామ్నాయ పంటగా జిల్లాలో కంది పెద్ద ఎత్తున సాగు చేశారన్నారు. అయితే ఈసారి మార్కెట్లో ధరలు తగ్గడం వలన ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది మండలంలో 8,044 ఎకరాలు కంది పంట సాగు చేయగా.. ఇప్పటి వరకు 298మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరందరి వద్ద నుంచి ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది ధర రూ.7550 ఉండగా..ఇప్పుడు రూ.8044లతో కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా కందిని సేకరిస్తున్నట్టు తెలిపారు. అధికారులు సూచించిన విధంగా కందిని రైతులు సిద్ధం చేసుకుని తీసుకురావాలన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు ఎక్కడా పంట నష్టపోకుండా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే అనేక రకాల పంటలకు మద్దతు ధరతో కొనుగోలు చేసినట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.

# జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపు... పోలీసులు అలెర్ట్




అనంతపురం (చైతన్యరథం): అనంతపురం, చిత్తూరు, ఏలూరు జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపాయి. అనంతపురం జిల్లా కోర్టు రికార్డ్ అసిస్టెంట్, ఫస్ట్ క్లాస్ జిల్లా అడిషనల్ మెజిస్ట్రేట్‌లకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడకు చేరుకుని డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తో కలిసి జిల్లా కోర్టు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కోర్టు భవనం అంతా పోలీసులు గాలింపు చర్యలు నిర్వహించారు. భద్రతా కారణాల దృష్ట్యా కోర్టులో ఉన్న ప్రజలందరినీ బయటికి పంపి మరీ తనిఖీలను కొనసాగించారు.

బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మెయిల్ ఎవరు పంపారు?.. ఎక్కడి నుంచి వచ్చింది? అనే దానిపై ఆరా తీస్తున్నారు. మరోవైపు ఈ ఘటనతో అనంతపురం జిల్లా కోర్టు పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసుల తనిఖీలు పూర్తయ్యే వరకు కోర్టు కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.



**ఏలూరు కోర్టు కాంప్లెక్స్‌లో**

అటు ఏలూరు కోర్టు కాంప్లెక్స్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. గురువారం మధ్యాహ్నం 1:35 గంటలకు మెయిల్ రావడంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు కోర్టు కాంప్లెక్స్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అలాగే బాంబు స్క్వాడ్‌కు సమాచారం అందించారు. కోర్టులో ఉన్న న్యాయాధికారులు, సిబ్బంది, న్యాయవాదులు, కక్షదారులు అందరినీ పోలీసులు బయటకు పంపించేశారు.



## వాంగ్‌చుక్ అరెస్టును సవాల్ చేస్తూ పిటిషన్

### సుప్రీంకోర్టులో వాడీవేడిగా వాదనలు

లద్దాఖ్‌కు చెందిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర హోదా కోరుతూ లద్దాఖ్‌లో గతేడాది సెప్టెంబర్‌లో హింసాత్మక నిరసనలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నలుగురు మరణించగా, 90 మంది గాయాలపాలయ్యారు. ప్రజలను హింసాత్మక ఘటనల దిశగా రెచ్చగొట్టి, జాతీయ భద్రతను ప్రమాదంలోకి నెట్టారన్న ఆరోపణలతో పోలీసులు వాంగ్‌చుక్‌ను సెప్టెంబర్ 26న జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు. దీన్ని సవాలు చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి గతేడాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ నేడు కోర్టులో వాదనలు వినిపించారు. కొన్ని వీడియోలను ఆధారాలుగా పేర్కొంటూ వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకున్నారని కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఆ వీడియోలను ఇప్పటికీ తమకు అందించలేదని, తమ వాదనను వినిపించే అవకాశం ఇవ్వలేదని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆర్టికల్ 22(5) ప్రకారం వాంగ్‌చుక్ నిర్బంధం చెల్లదని చెప్పారు. రాష్ట్ర హోదా కోరుతూ సెప్టెంబర్ 10న వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారని చెప్పారు. సెప్టెంబర్ 24న హింసాత్మక ఘటనలు జరిగా యి. దీన్ని వ్యతిరేకిస్తూ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను విరమించారని సిబల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హింసకు సమాజంలో చోటు లేదని ఆ సందర్భం గా వాంగ్‌చుక్ ప్రసంగించారని తెలిపారు. కానీ ఆ తరువాత రెండు రోజులకు ఆయనను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. చౌరీచౌరా ఘటన తరువాత మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విరమించిన ట్లుగానే వాంగ్‌చుక్ సెప్టెంబర్ 24న నిరాహార దీక్షను ముగించినట్లు చెప్పా రు. అయితే, ఆయనతో దేశ భద్రతకు ముప్పు ఉందని చెబుతూ అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. దేశాభివృద్ధి పాటుపడి 30 అవార్డులను సొంతం చేసుకున్న వ్యక్తిని క్రిమినల్‌గా చూపిస్తున్నారని ఆరోపించారు. హింసకు తావులేదంటూ చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియో అధికారుల వద్ద ఉన్నా బేఖాతరు చేశారని అన్నారు. నిరాహార దీక్ష చేయా లన్న నిర్ణయం వాంగ్‌చుక్ ఒక్కడిదే కాదని, అది వారి ఎన్‌జీఓ సంస్థ సభ్యులు తీసుకున్న సమిష్టి నిర్ణయమని గుర్తు చేశారు. వాంగ్‌చుక్‌ను నిర్బంధించే సమయంలో అధికారులు నాలుగు వీడియోలను ఆధారాలుగా చూపించారని, కానీ సెప్టెంబర్ 24న వాంగ్‌చుక్ ప్రసంగం తాలూకు వీడియో వారి వద్ద ఉన్నా డిటెయినింగ్ అధికారికి చూపించలేదని సిబల్ వాదించారు. తద్వారా కేసుకు సంబంధించిన అన్ని వివరాల ఆధారంగా వాంగ్‌చుక్‌ను నిర్బంధించా లా? వద్దా? అనేది డిటెయినింగ్ అధికారి నిర్ణయించలేకపోయారని అన్నారు. ఈ పిటిషన్‌పై సోమవారం కూడా విచారణ కొనసాగనుంది. లద్దాఖ్‌లో స్థానికులను హింసాత్మక ఘటనలకు వాంగ్‌చుక్ పురిగొల్పారని హోమ్ మంత్రిత్వ శాఖ ఆరోపించిన విషయం తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో యాచకుడి మృతి

### అతడి డబ్బాలో రూ.4.5 లక్షల నగదు

కేరళలో తాజాగా ఓ ఆశ్చర్యకర ఘటన వెలుగుచూసింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఓ యాచకుడు మృతి చెందగా అతడి వద్ద రూ.4.5 లక్షల నగదు బయటపడింది. అలప్పుళ జిల్లా చారుమ్మూత్ టౌన్‌లో ఈ ఘటన వెలుగు చూసింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాచకుడు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో, స్థానికులు అతడిని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రి రికార్డుల్లో అతడి పేరును అనిల్ కిషోర్‌గా పేర్కొన్నారు. ఆ తరువాత అతడు ఎవరికీ చెప్పకుండా ఆసుపత్రి నుంచి వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం అతడి మృతదేహాన్ని ఓ షాపు వద్ద స్థానికులు గుర్తించారు. అతడి మృతదేహాన్ని పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇక యాచకుడికి చెందినదిగా భావిస్తున్న ఓ డబ్బా కూడా పోలీసులకు లభించింది. స్టేషన్‌లో దాన్ని తనిఖీ చేయగా అందులో భారీగా నగదు కనిపించింది. మొత్తం రూ.4.5 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం చలామణిలోని కొన్ని రూ.2 వేల నోట్లతో పాటు విదేశీ కరెన్సీ నోట్లు కూడా లభించాయి.

## ఈడీ రైడ్స్ జరుగుతుండగానే.. ఐప్యాక్ చీఫ్ ఇంటికి మమతా బెనర్జీ



కోల్‌కతాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించడం పశ్చిమబెంగాల్‌లో రాజకీయ కలకలానికి దారి తీసింది. కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం ఈడీ ఈ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో రెయిడ్స్ జరుగుతున్న సమయంలోనే రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ అక్కడకు చేరుకోవడంతో ఉత్కంఠ పతాకస్థాయికి చేరింది. అక్రమ బొగ్గు తవ్వకాలు, అక్రమ నగదు రవాణా ఆరోపణలున్న నేపథ్యంలో ఈ సోదాలను నిర్వహించినట్టు ఈడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఐప్యాక్ కార్యాలయంలో కూడా సోదాలు జరిగాయని పేర్కొంది. పశ్చిమబెంగాల్‌లో అధికార టీఎంసీకి కన్సల్టెన్సీ సంస్థగా ఐప్యాక్ సేవలందిస్తోంది. పార్టీ ఐటీ, మీడియా వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తోంది. ఈ పరిణామాలపై సీఎం మమతా

### ఇది రాజ్యాంగ విరుద్ధం: బీజేపీ

బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కారణాలతో రెయిడ్స్ జరుగుతున్నాయని, ఇది రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిల్లో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నా' అని సీఎం మీడియాకు చెప్పారు. మరోవైపు, సీఎం మమతా బెనర్జీపై బీజేపీ నేత, అసెంబ్లీ ప్రతిపక్ష నేత సువేందు అధికారి కూడా మండిపడ్డారు. పోలీసు కమిషనర్‌తో కలిసి సీఎం ఐప్యాక్ చీఫ్ ఇంటికి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధం, ఈడీ పనుల్లో జోక్యం చేసుకోవడమేనని ఆరోపించారు. ఈడీ సోదాలతో కలవరపడ్డ సీఎం.. నగర కమిషనర్‌తో కలిసి ప్రతీక్ జైన్‌కు రక్షణగా ఆయన ఇంటికి వెళ్లారని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారీ ఆరోపించారు.

## వీధిలో ప్రతి కుక్కను తరలించమని చెప్పలేదు



- వాటితో ఇబ్బంది ఉంటే పిల్లులను పెంచుకోవచ్చు కదా..
- విచారణలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

ఢిల్లీ: దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల దాడులు, కుక్క కాటు సంఘటనలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల బెడదపై చర్చ జరుగుతున్న సమయంలో ధర్మాసనం స్పందిస్తూ.. 'కుక్కలతో ఇన్ని బాధలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు పెంచుకుంటున్నారు? వాటి బదులు పిల్లులను పెంచుకోండి. కనీసం అవి ఎవరిపై దాడి చేయవు కదా' అని చమత్కరించింది. ఇంట్లో ఎలుకలను నియంత్రించడంలో పిల్లులు సహాయపడతాయని కోర్టు పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెట్టే వాళ్ళు.. వాటి వల్ల ప్రమాదాలు ఎదుర్కొంటున్న సాధారణ ప్రజల మధ్య జరుగుతున్న వాదనలు వింటున్న సందర్భంలో ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కుక్కల మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అవి ఎప్పుడు దాడి చేస్తాయో ఎవరూ ఊహించలేరని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రేబీస్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. వీధి కుక్కలపై ప్రేమ ఉండొచ్చు.. కానీ వాటి వల్ల మనుషులకు ప్రమాదం ఉండకూడదు స్పష్టం చేసింది. కుక్కలు భయపడే మనిషి వాసనను పసిగట్టగలవు, ఆ విషయాన్ని గ్రహించినప్పుడు వాళ్లపై దాడి చేస్తుంది. ఇది వ్యక్తిగత అనుభవం నుంచి మాట్లాడుతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల నుంచి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, ఆసుపత్రులకు వచ్చే రోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోర్టు పేర్కొంది. పాఠశాలలు, కోర్టు ప్రాంగణాలు, హాస్పిటల్స్, ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రదేశాలను కుక్కలు లేని ప్రాంతంగా మార్చాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

## లోక్‌సభ దర్యాప్తు కమిటీపై జస్టిస్ వర్మ పిటిషన్

- తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కోసం లోక్‌సభ విచారణ కమిటీ ఏర్పాటైన తీరును సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. జస్టిస్ వర్మ తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ లుథ్రా వాదనలు వినిపించారు. పార్లమెంటు ఉభయసభల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా న్యాయవాదులు రోహత్గీ, లుథ్రా తమ వాదనలు వినిపిస్తూ పార్లమెంటరీ ప్యానెల్ ఏర్పాటైన తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ఒకేసారి అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదిస్తే ఉభయ సభలూ సంయుక్త దర్యాప్తు





కమిటీని ఏర్పాటు చేయాలని ముకుల్ రోహత్గీ అన్నారు. అయితే, న్యాయమూర్తుల చట్టం-1968 లో అలాంటి నిబంధన ఏదీ లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతిపాదిత అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించాక లోక్‌సభ స్పీకర్ దర్యాప్తు కమిటీని నియమించరాదన్న వాదనతోనూ సుప్రీం కోర్టు ఏకీభవించలేదు. దర్యాప్తు కమిటీ ఏర్పాటులో ఏదో లోపం ఉన్నట్లు అనిపిస్తున్నా, అది మొత్తం ప్రక్రియను నిలుపుదల చేసేంత తీవ్రమైనదా? కాదా? అన్నది తేల్చాల్సి ఉందని బుధవారం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో గురువారం సుప్రీం కోర్టు ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# అమెరికాకు రష్యా వార్నింగ్



రష్యా జెండాతో ఉన్న వెనెజువెలా ఆయిల్ షిప్‌ను అమెరికా సీజ్ చేయడాన్ని రష్యా తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా చర్యతో ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పుతిన్ ప్రభుత్వం తీవ్ర స్థాయిలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రష్యా ప్రభుత్వానికి చెందిన నేత అలెక్సీ జురావ్లెవ్ ఈ సంఘటనపై స్పందిస్తూ.. 'అగ్రరాజ్యం అతి విశ్వాసంతో ప్రవర్తిస్తోం ది. అమెరికాను అడ్డుకోవాలి. అంతర్జాతీయ చట్టాలను ఇలాగే ఉల్లంఘిస్తే మిలిటరీ దాడులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. టార్పిడోలతో దాడులు చేయటం అమెరికా కోస్ట్ గార్డ్ షిప్‌లను ముంచేయటం వంటివి చేయాల్సి వస్తుంది' అని గట్టిగా హెచ్చరించారు. కాగా, రష్యాకు చెందిన భారీ చమురు ట్యాంకర్ 'మరినెరా'తో పాటు సోఫియా పేరిట ఉన్న మరో ట్యాంకర్‌ను అమెరికా తీరప్రాంత గస్తీ దళం బుధవారం తమ నియంత్రణలోకి తీసుకుంది. ఉత్తర అట్లాంటిక్ సముద్ర ప్రాంతంలో ఐస్‌ల్యాండ్, యూకే మధ్య నుంచి ప్రయాణిస్తున్న 'మరినెరా'పై అమెరికా కోస్ట్‌గార్డు దళాలు హెలికాప్టర్లలో దిగి స్వాధీనంలోకి తీసుకున్నాయి. ఖాళీగా ఉన్న ఈ నౌక వెనెజువెలా నుంచి బయలుదేరి రష్యా వైపు ప్రయాణిస్తున్నట్టు గుర్తించారు. ఇక, సోఫియా ట్యాంకర్ కరీబియన్ ప్రాంతంలో వెనెజువెలా వైపు ప్రయాణిస్తోంది. వెనెజువెలాపై ఆంక్షలు ఉన్నా కూడా ఆ దేశం నుంచి చమురు రవాణా చేస్తోందని, హెజ్బొల్లా ఉగ్రవాద గ్రూపుతో సంబంధమున్న కంపెనీకి కార్గోను అక్రమంగా రవాణా చేస్తోందని పేర్కొంటూ రష్యాకు చెందిన బెల్లా-1 నౌకపై అమెరికా నిషేధం విధించింది.

# అమెరికా తీరును ఎండగట్టిన వెనెజువెలా అధ్యక్షురాలు



వెనెజువెలా వ్యవహారాలన్నీ ఇకపై తన కనుసన్నల్లోనే సాగుతాయని పదే పదే చెబుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అప్పుడే ఎదురుగాలులు మొదలయ్యాయి. ఇటీవలే వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా అరెస్టు చేసి తమ దేశానికి తరలించుకుపోయిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఆపద్ధర్మ అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రీగెజ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా ఆమె పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తూ అమెరికా తీరును ఎండగట్టారు. శక్తివనరులకు వెనెజువెలా కేంద్రంగా మారిందని అధ్యక్షురాలు డెల్సీ అన్నారు. ఇది చివరకు సమస్యలను తెచ్చి పెట్టిందని వ్యాఖ్యానించారు. దేశానికి ఉత్తరాన ఉన్న వారు దురాశా పూరితులై, వెనెజువెలా వనరులను దక్కించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అమెరికాతో ఎలాంటి ఏకపక్ష ఒప్పందం ఉండదని వెనెజువెలా అధ్యక్షురాలు పేర్కొన్నారు. అన్ని పక్షలకూ లాభం చేకూర్చే భాగస్వామ్యాలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని కూడా చెప్పారు. పరస్పర అంగీకారానికి సంబంధించిన అంశాలు ఒప్పందాల్లో స్పష్టంగా ఉండాలని కూడా చెప్పుకొచ్చారు. ఇక మదురో హయాంలో డ్రగ్స్ అక్రమ రవాణా, మానవహక్కుల ఉల్లంఘనలు జరిగాయన్న అమెరికా ఆరోపణలను కూడా అవాస్తవాలంటూ కొట్టిపారేశారు. అయితే, అమెరికాతో వాణిజ్యాన్ని కొనసాగించడాన్ని సమర్థించుకున్నారు. ఇదేమీ అసాధారణం కాదని అన్నారు. వెనెజువెలా ప్రభుత్వం తమకు పూర్తిగా సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన తరుణంలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. వెనెజువెలా ముడి చమురు వనరులు కొంతకాలం పాటు అమెరికా ఆధీనంలోనే ఉంటాయని అన్నారు. అమెరికాకు కావాల్సినవి వెనెజువెలా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని కూడా చెప్పారు.

# మేం లేకుంటే నాటోకు ఎవరూ భయపడరు



- రష్యా, చైనా భయపడేది ఒక్క అమెరికాకే..
- మాకు అవసరమైనప్పుడు నాటో అండగా నిలిచేది డౌటే!
- నేను జోక్యం చేసుకోకుంటే ఉక్రెయిన్ రష్యా వశమై ఉండేది
- ఒంటిచేత్తో 8 యుద్ధాలు ఆపినా కూడా నోబెల్ రాలేదు
- గ్రీన్‌లాండ్‌పై వ్యాఖ్యలకు యూరప్ దేశాలకు ట్రంప్ కౌంటర్

వాషింగ్టన్: అమెరికాకు నిజంగా అవసరమైనప్పుడు నాటో దేశాలు తోడుగా నిలిచేది అనుమానమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా లేకుంటే నాటోకు ఎవరూ భయపడబోరని.. రష్యా, చైనా గౌరవించే, భయపడే ఏకైక దేశం అమెరికానే అని పేర్కొన్నారు. అమెరికా మిలటరీ సామర్థ్యాన్ని తాను పునర్నిర్మిస్తున్నానని తెలిపారు. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటే నాటో ముక్కలైపోయినట్టేనంటూ.. కూటమి భాగస్వామ్య దేశాలైన డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోలాండ్ తదితర దేశాలు హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బుధవారం తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ దీనిపై పోస్టు పెట్టారు. "నాటో అభిమానులు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఏదేమైనా నాటో దేశాల వారంతా మా స్నేహితులు. నేను జోక్యం చేసుకోకపోయి ఉంటే రష్యా ఇప్పటికే ఉక్రెయిన్ మొత్తాన్నీ స్వాధీనం చేసుకునేది. నేను ఒంటి చేత్తో 8 యుద్ధాలు ఆపాను. కానీ నాటో దేశం నార్వే నాకు నోబెల్ బహుమతి ఇవ్వకుండా మూర?ంగా వ్యవహరించింది. నేను అమెరికా మిలటరీని పునర్నిర్మించి బలోపేతం చేస్తుండటం మన అదృష్టం. అమెరికా లేకుంటే నాటోకు రష్యా, చైనా.. ఎవరూ భయపడరు. అయినా అమెరికాకు అవసరమైనప్పుడు నాటో తోడుగా ఉంటుందా అన్నది నాకు అనుమానమే. వారు తోడుగా లేకున్నా అమెరికా మాత్రం నాటోకు తోడుగా ఉంటుంది. చైనా, రష్యా భయపడేది, గౌరవించేది ఒక్క అమెరికాను మాత్రమే" అని ట్రంప్ పేర్కొన్నారు.

### మాదకద్రవ్యాల అక్రమ రవాణా..

# ఇద్దరు భారతీయులకు మరణశిక్ష



కువైట్ చట్టాల ప్రకారం.. డ్రగ్స్ సరఫరా, హత్య, అత్యాచారాల వంటి కేసుల్లో శిక్షలు చాలా కఠినంగా ఉంటాయి. ఇటీవల కాలంలో డ్రగ్స్ మాఫియాపై యుద్ధం ప్రకటించింది కువైట్ ప్రభుత్వం. విమానాశ్రయాలు, ప్రయాణ సమయంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని తనిఖీలు చేస్తున్నారు. కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఆదేశాల మేరకు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో ఎక్కువగా నిఘా పెట్టారు అధికారులు. పక్కా సమాచారం రావడంతో ఇద్దరు భారతీయులను తాజాగా అదుపులోకి తీసుకున్నారు. ఆ ఇద్దరి నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథంఫెటమైన్ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటంతో వీరికి మరణశిక్ష ఖరారు చేస్తూ సంచలన తీర్పు నిచ్చింది అక్కడి కోర్టు. కొంతకాలంగా వీరిద్దరూ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా.. కువైట్‌లో పెద్దఎత్తున డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు ఆరోపణలు రుజువయ్యాయి. కువైట్‌లో మాదకద్రవ్యాలను పూర్తిగా రూపు మాపే క్రమంలో మానవ హక్కుల సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, దేశ భద్రత దృష్ట్యా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని అక్కడి ప్రభుత్వం వాదిస్తోంది.

# భారత్‌పై 500 శాతం సుంకాలు

- కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలి పారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశా రు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది.

# అమెరికాకు చిక్కిన ముడి చమురు రవాణా నౌకలో భారతీయులు!

అట్లాంటిక్ మహాసముద్రంలో ఇటీవల అమెరికా సైనిక దళాలు స్వాధీనం చేసుకున్న ముడి చమురు నౌకలో ముగ్గురు భారతీయులు ఉన్నట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. రష్యా జెండాతో వెళుతున్న మ్యారినెరా అనే ఆయిల్ ట్యాంకర్ నౌక బుధవారం అమెరికా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా వారిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్టు రష్యా టుడే సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. బెల్లా 1 అనే పేరుతో జర్నీ ప్రారంభించిన నౌక ఆ తరువాత రష్యా జెండాతో మ్యారినేరా పేరుతో ముందుకు సాగుతున్న తరుణంలో అమెరికా దళాలకు చిక్కింది. మీడియా కథనాల ప్రకారం, నౌక సిబ్బందిలో 17 మంది ఉక్రేనియన్లు, ఆరుగురు జార్జియా దేశస్థులు, ముగ్గురు భారత జాతీయులు, రష్యాకు చెందిన ఇద్దరు ఉన్నారు. నౌక



కెప్టెన్ రష్యాకు చెందిన వ్యక్తేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వారందరూ అమెరికా ఆధీనంలోనే ఉన్నారు. సిబ్బందిని ఎప్పటికి విడిచిపెడతారనే విషయంలో ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. నౌక యజమాని ఎవరు, నిబంధనలు సక్రమంగా అమలవుతున్నా యా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు అమెరికా అధికారులు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారు. కొన్ని వారాలుగా నౌకను వెంబడిస్తున్న అమెరికా దళాలు నిన్న ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో దాన్ని అదుపులోకి తీసుకున్నాయి. ఇందుకు బ్రిటన్ ప్రభుత్వ సహకారం కూడా ఉన్నట్టు అమెరికా వెల్లడించింది. అయితే, నౌకపై రష్యా జెండా ఉండటంతో ఒక్కసారిగా ఉద్రిక్తతలు పెరిగాయి. రష్యా తీవ్రస్థాయిలో స్పందించింది. ఇతర దేశాల పరిధిలో రిజిస్టరైన నౌకలను స్వాధీనం చేసుకునే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని రష్యా రవాణా మంత్రిత్వ శాఖ పేర్కొంది. నౌకలోని సిబ్బందితో హుందాగా నడుచుకోవాలని కూడా రష్యా కోరింది. వీలైనంత త్వరగా విడుదల చేయాలని తేల్చి చెప్పింది.

## టీ20 ప్రపంచ కప్ ముందు

# ఇండియాకు షాక్..

### తిలక్ వర్మకు శస్త్రచికిత్స



ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు టీమ్ ఇండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బ్యాటర్ తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయమైంది. దీంతో అతనికి శస్త్రచికిత్స చేశారు. తిలక్ కోలుకోవడానికి ఇంకా కొన్ని వారాలు పట్టొచ్చు. ఈ క్రమంలోనే జనవరి 21 నుంచి న్యూజిలాండ్ తో జరగనున్న ఐదు టీ20ల సిరీసుకు తిలక్ వర్మ దూరమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ మ్యాచులు రాజ్కోట్లో జరుగుతున్నాయి. హైదరాబాద్ జట్టుకు తిలక్ వర్మ నాయకత్వం వహిస్తుండగా.. ఇటీవల అతనికి పొట్ట కింది భాగంలో తీవ్రమైన నొప్పి వచ్చింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించారు.

తక్షణమే శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. దీంతో తిలక్ కు సర్జరీ చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది. దీంతో మూడు, నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. ఫలితంగా న్యూజిలాండ్‌తో టీ20 సిరీసుకు ఇతడు అందుబాటులో ఉండడు. అతని స్థానంలో ఇప్పటివరకు మరొకరిని జట్టులోకి తీసుకోలేదు. ఏది ఏమైనా కొంతకాలంగా జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న తిలక్ టీ20 ప్రపంచ కప్ ముందు గాయపడటం టీమిండియాకు భారీ దెబ్బే. ఎందుకంటే అతను వరల్డ్ కప్ ఆడినా ఆరంభంలో కొన్ని మ్యాచ్లకు అందుబాటులో ఉండకపోవచ్చు. పాకిస్థాన్తో జరిగిన 2025 ఆసియా కప్ ఫైనల్లో ఈ హైదరాబాదీ బ్యాటర్ అదరగొట్టాడు. 53 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచి ఇండియాకు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

## 17 ఏళ్ల షూటర్‌పై లైంగిక దాడి

### నేషనల్ కోచ్ అంకుశ్‌పై వేటు



నేషనల్ షూటింగ్ కోచ్ అంకుశ్ భరద్వాజ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. జాతీయస్థాయి షూటర్ అయిన 17 ఏళ్ల యువతిపై ఫరీదాబాద్ లోని ఓ హెటల్లో లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో అంకుశ్‌పై హర్యానా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత షూటర్ కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. సాక్షల నుంచి వాంగ్మూలాలను రికార్డ్ చేయడం, సీసీటీవీ ఫుటేజీని భద్రపరిచే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని డాక్టర్ కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్లో జాతీయస్థాయి షూటింగ్ పోటీల సందర్భంగా షూటర్‌పై ఈ లైంగిక దాడి జరిగింది. ఫరీదాబాద్ లోని ఓ హెటల్ గదిలో ఆమె ఆటతీరును అంచనా వేయాలని పిలిపించి.. అంకుశ్ ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు.

ఈ ఘటన గురించి ఎవరికైనా చెబితే ఆమె కెరీరును నాశనం చేస్తానని, కుటుంబసభ్యులకు హాని కలిగిస్తానని కోచ్ బెదిరించాడు. హెటల్ నుంచి బయటకు వెళ్లి బాధిత షూటర్ కుటుంబసభ్యులకు సమాచారం అందించింది. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో సహా పలు సెక్షన్ల కింద ఫరీదాబాద్ మహిళా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. 'కేసు తీవ్రత దృష్ట్యా మైనరుపై లైంగిక దాడి ఆరోపణలను ధ్రువీకరించడానికి సంఘటన జరిగిన రోజు హెటల్ లోని అన్ని సీసీటీవీ కెమెరా ఫుటేజీలను వెంటనే భద్రపరిచి తమకు అందజేయాలని నిర్వాహకులను కోరాం అని పోలీసులు తెలిపారు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నియమించిన 13 మంది జాతీయ పిస్టల్ కోచ్లలో అంకుశ్ ఒకరు.

షూటర్పై లైంగిక దాడి ఆరోపణల నేపథ్యంలో విచారణ ముగిసేవరకు అంకుశ్ భరద్వాజ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఎన్ఆర్ఎఐ సెక్రటరీ జనరల్ పవన్ కుమార్ తెలిపారు.

# సర్ఫరాజ్ మెరుపులు వృథా

### ఒక్క పరుగు తేడాతో ముంబయి ఓటమి



విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ సంచలన విజయం సాధించింది. గెలుపు ఆశల్లేని స్థితి నుంచి చివరి వరకు గొప్పగా పోరాడి ఒక్క పరుగు తేడాతో గెలిచింది. గురువారం జైపూరు వేదికగా జరిగిన మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 45.1 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌటైంది. లక్ష్యఛేదనలో ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ముంబయి సునాయసంగా విజయం సాధించేలా కనిపించింది. కానీ, వరుసగా వికెట్లు కోల్పోయి 26.2 ఓవర్లలో 215 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ ఖాన్ (62; 20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్ లు) మెరుపులు వృథా అయ్యాయి. అతను 15 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. టోర్నీ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కావటం విశేషం.ముఖ్యంగా పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మకు సర్ఫరాజ్ చుక్కలు చూపించాడు. అభిషేక్ వేసిన 16 ఓవర్లో లో సర్ఫరాజ్ 3 ఫోర్లు, 3 సిక్సర్లతో ఏకంగా 30 పరుగులు సాధించాడు ఈ క్రమంలో సర్ఫరాజ్ కేవలం 15 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్ ను అందుకున్నాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ సాధించిన భారత ప్లేయర్గా సర్ఫరాజ్ చరిత్ర సృష్టించాడు. ఇంతకుముందు ఈ రికార్డు అబిజిత్ కాలే, అటిత్ షేత్ పేరిట సంయుక్తంగా ఉండేది. వీరిద్దరూ 16 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించారు. తాజా మ్యాచ్‌ల్లో సర్ఫరాజ్ కేవలం 15 బంతుల్లోనే అర్ధ శతకం బాది ఆల్టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. కెప్టెన్ శ్రేయస్ (45; 34 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. ఒక దశలో 17.2 ఓవర్లకు 169/3 స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచిన ముంబయి.. తర్వాత అనుహ్యంగా వికెట్లు కోల్పోయి ఓటమిని మూటగట్టుకుంది. సూర్యకుమార్ యాదవ్ (15), శివమ్ దూబె (12), హార్దిక్ తమోర్ (15) క్రీజులో ఎక్కువసేపు నిలవకపోవడం ముంబయిని కొంపముంచింది. పంజాబ్ ఎనిమిది మంది బౌలర్లను ఉపయోగించడం గమనార్హం. స్పిన్నర్ మయాంక్ మార్కండే (4/31) సత్తా చాటగా.. పేసర్ గూర్నూర్ బ్రార్ 57 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ బ్యాటర్లలో కెప్టెన్ అభిషేక్ శర్మ (8), ప్రభసిమ్రన్ సింగ్ (11) విఫలమయ్యారు. రమణ్ దీప్ సింగ్ (72) అన్మోల్ ప్రీత్ సింగ్ (57) అర్ధ శతకాలతో జట్టును ఆదుకున్నారు. ఇప్పటికే ముంబయి, పంజాబ్ నాకౌట్ దశకు అర్హత సాధించాయి.

# హార్దిక్, జితేశ్ శర్మ మెరుపు అర్ధ సెంచరీలు

### చండీగడ్‌పై బరోడా ఘన విజయం





విజయ్ హజారే ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య చెలరేగి ఆడుతున్నాడు. ఈ టోర్నీలో బరోడా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న పాండ్య.. తన తొలి మ్యాచ్‌లోనే విదర్భపై చెలరేగి ఆడి శతకం చేశాడు. 92 బంతుల్లో 8 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 133 పరుగులు చేశాడు. గురువారం చండీగడ్‌తో జరిగిన మ్యాచ్‌లో మరోసారి తన ఉగ్రరూపం చూపించాడు. కేవలం 31 బంతుల్లో 75 పరుగులు చేశాడు. దీంతో బరోడా జట్టు 391 పరుగుల భారీ స్కోర్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా 49.1 ఓవర్లలో 391 పరుగులకు ఆలౌటైంది. ప్రియాంషు మోలియా (113) శతకంతో ఆకట్టుకున్నాడు. టీమిండియా స్టార్ హార్దిక్ పాండ్య (31 బంతుల్లో 75 పరుగులు) అదిరిపోయే అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇందులో 2 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి.

అలానే మరో బ్యాటర్ జితేశ్ శర్మ (33 బంతుల్లో 73 పరుగులు) కూడా చండీగడ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. విష్ణు సోలంకి (54), నినాద్ అశ్విన్ కుమార్ (38), కృనాల్ పాండ్య (20) బరోడా భారీ స్కోర్ చేయడంలో తమవంత పాత్ర పోషించారు. ఇక చండీగడ్ బౌలర్లలో జగ్జీత్ సింగ్ 3 వికెట్లు తీయగా.. రోహిత్ 2, హర్తేజస్వి కపూర్ 2, నిశుంక్ బిర్లా, విషు కశ్యప్, తరణ్‌ప్రీత్ సింగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

భారీ టార్గెట్ ఛేదనలో 40 ఓవర్లలో 242 పరుగులకు ఆలౌటయింది. బరోడా 149 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# ఐదో టెస్ట్‌లో ఆస్ట్రేలియా విజయం

### 4-1తో యాషెస్ కైవసం



సిడ్నీ: ఐదు టెస్టుల యాషెస్ సిరీసును ఆస్ట్రేలియా 4-1తో కైవసం చేసుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో ఆసీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్ లో 302/8తో గురువారం ఐదో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 342 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ జట్టు నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ట్రావిస్ హెడ్ (29), జాక్ వెదర్లాండ్ (34), మార్నస్ లబుషేన్ (37) పరుగులు చేయగా.. స్టీవ్ స్మిత్ (12), ఉస్మాన్ ఖవాజా (6) విఫలమయ్యారు, అలెక్స్ కేరీ (16లి), కామెరూన్ గ్రీన్ (22లి) నాటౌట్గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ (3/42) మెరిశాడు. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 384, ఆస్ట్రేలియా 567 పరుగులకు ఆలౌటయ్యాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచుగా ట్రావిస్ హెడ్, 4 మ్యాచ్లు ఆడి 26 వికెట్లు పడగొట్టిన ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపికయ్యాడు. ఈ మ్యాచ్‌తో ఖవాజా అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. సిడ్నీ టెస్టు తర్వాత తాను రిటైరవనున్నట్లు ఖవాజా మ్యాచ్ ప్రారంభానికి ముందే ప్రకటించాడు.

స్టీవ్ స్మిత్ ఆసిక్తికర వ్యాఖ్యలు

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ టెస్ట్ క్రికెట్కు వీడ్కోలు పలుకుతానన్న సంకేతాలు ఇచ్చాడు. కమిన్స్ గైర్హాజరీలో తాత్కాలిక సారథిగా వ్యవహరించి స్వదేశంలో యాషెస్ సిరీస్ (4-1) గెలిచిన అనంతరం స్టీవ్ తన భవిష్యత్తుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఫాక్స్ టీవీతో మాట్లాడుతూ.. స్వదేశంలో మరోసారి యాషెస్ గెలిచినందుకు సంతోషంగా ఉందన్నాడు. అయితే ఇదే సిరీస్‌ను ఇప్పటివరకు ఇంగ్లండ్ లో గెలవలేకపోయాను. అది సాధించాలని ఉంది. కానీ, వచ్చే ఏడాది (2027) అక్కడ ఉంటానో లేదో తెలీదంటూ పరోక్షంగా తన రిటైర్మెంట్‌పై సంకేతాలు పంపాడు.

స్టీవ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం ఆస్ట్రేలియా క్రికెట్ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. స్టీవ్ టెస్ట్ ప్రస్తానంపై మరో రెండు, మూడేళ్లు ఆశలు పెట్టుకున్న ఆసీస్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. స్టీవ్ రిటైర్మెంట్ ఇప్పట్లో ఆలోచన పెట్టుకోవద్దంటూ ఫ్యాన్స్ నెట్టింట సందేశాలు పంపుతున్నారు.

కాగా, స్వదేశంలో యాషెస్ సిరీసును 4-1 తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా తమ చిరకాల ప్రత్యర్థి ఇంగ్లండ్ పై మరోసారి ఆధిపత్యాన్ని చాటింది. ఈ సిరీస్లో ఆసీస్ ఇంగ్లండ్పై అన్ని విభాగాల్లో పైచేయి సాధించి తిరుగులేని జట్టుగా నిలిచింది. అనుభవజ్ఞులైన ఆటగాళ్లు అందుబాటులో లేకపోయినా, ఉన్న వాళ్లతో స్టీవ్ అద్భుతంగా జట్టును ముందుండి నడిపించాడు. ట్రవిస్ హెడ్, మిచెల్ స్టార్క్, అలెక్స్ క్యారీ ఈ సిరీస్లో ఆకాశమే హద్దుగా చెలరేగారు. స్టీవ్ స్వయంగా కూడా రాణించాడు.



# మార్పు కోసమే 'ది రాజాసాబ్' చేశా

మొదటి నుంచి యాక్షన్ సినిమాలు చేస్తున్న తాను మార్పు కోసమే 'ది రాజాసాబ్' లాంటి సినిమా చేశానని ప్రభాస్ చెప్పారు. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ది కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా స్పిరిట్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

ఈ మాటల్లో.. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్' లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్ ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ సినిమాలు ఎక్కువగా చేశా, ఒకే జానర్ సినిమాలు చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాదని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. మొదటిసారి 70 శాతం కామెడీ ఉన్న చిత్రంలో నటించా. తాను అన్ని జానర్లలో నటించగలనని.. అభిమానుల కోసమే ఇలాంటి కామెడీ సినిమా చేశా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు మనవడు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఒకే చేశాం"అని ప్రభాస్ చెప్పారు.


ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. "బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్ మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్ లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

## చిరంజీవి, ప్రభాస్ సినిమాలకు ఊరట

'ది రాజాసాబ్', మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ల రేటు పెంపునకు అడ్డంకులను తొలగించింది. వినోదం అంటే తాగునీటి తరహాలో అత్యవసర వస్తువో.. నిత్యావసర సరుకో కాదని తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ వ్యాఖ్యానించింది. పెంచిన టికెట్ రేటు పెట్టి సినిమా చూడాలా? వారం రోజుల తర్వాత సాధారణ టికెట్ రేటుకు సినిమా చూడాలా? అనేది వినియోగ దారులు నిర్ణయించు కుంటారని పేర్కొంది. పెంచిన టికెట్ రేట్లు నచ్చకపోయినా లేదా అంత ధర పెట్టలేకపోయినా వారం రోజుల తర్వాత సాధారణ టికెట్ రేట్లకు సినిమా చూడవచ్చని పేర్కొంది. ప్రస్తుతం తమ ముందు ఉన్న పిటిషన్లు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు కాదని.. కొంతమంది పిటిషనర్లు వ్యక్తిగత హోదాలో సింగిల్ జడ్జి వద్ద రిట్ పిటిషన్‌లు దాఖలు చేశారని తెలిపింది. సదరు పిటిషన్‌లలో 'టికెట్ రేట్లు పెంచరాదు' అని సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను అన్ని సినిమాలకు వర్తింపజేయాల్సిన అవసరం లేదని తెలిపింది.

సింగిల్ జడ్జి వద్ద దాఖలైన పిటిషన్లు కేవలం 'ఓజీ, పుష్ప-2, గేమ్‌ఛేంజర్' సినిమాల టికెట్ రేట్లు పెంచరాదని మాత్రమే దాఖలయ్యాయని గుర్తుచేసింది. కాబట్టి సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు కేవలం ఆ మూడు సినిమాలకే వర్తిస్తాయని పేర్కొంది. 'మన శంకరవరప్రసాద్ గారు, ' ది రాజాసాబ్' సినిమా టికెట్ రేట్ల పెంపునకు సదరు సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలు వర్తించవని స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ సినిమా టికెట్ రేట్లు పెంచే అంశంపై నిర్ణయం తీసుకోవచ్చని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి స్వేచ్ఛ ఇచ్చింది. ఈ మేరకు తమ సినిమాల టికెట్ రేట్ల పెంపునకు అడ్డంకిగా ఉన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను కొట్టేయాలని పేర్కొంటూ నిర్మాణ సంస్థలు పైన్ స్క్రీన్స్ ఎల్ఎల్‌పీ, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ దాఖలు చేసిన రిట్ అప్పీళ్లను ముగించింది.

## 'జన్‌నాయగన్' వాయిదాతో..
# చరిత్రలోనే అత్యధిక రిఫండ్



సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రావాల్సిన విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్'ను సెన్సార్ సమస్యల కారణంగా ప్రస్తుతానికి విడుదల వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ తెలిపింది. జనవరి 9న మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం ప్రకటించడమే కాదు, ఓవర్సీస్ సహా, పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్‌కు అనుమతి కూడా ఇచ్చింది. ఇప్పుడు సినిమా వాయిదా పడటంతో టికెట్ డబ్బులను వెనక్కి తిరిగి ఇచ్చే ప్రక్రియ మొదలైంది. ఏదో విధంగా సినిమా విడుదలకు మార్గం సుగమం అవుతుందని అభిమానులు భావించారు. బుధవారం వరకూ బుక్ మై షో వేదికలో 4.50 లక్షల టికెట్స్ అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలో అమ్ముడయ్యాయి, ఇప్పుడు ఆ టికెట్లకు సంబంధించిన మొత్తాన్ని బుక్ మై షో వెనక్కి ఇచ్చే ప్రక్రియ మొదలు పెట్టింది. బుక్ మై షో చరిత్రలోనే ఇదే అత్యధిక రిఫండ్ అని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇండియన్ సినీ చరిత్రలో ఈ స్థాయిలో టికెట్స్ క్యాన్సిల్ అయి, తిరిగి చెల్లించడం ఎప్పుడూ లేదని అంటున్నారు. మరోవైపు థియేటర్లలో బుకింగ్ చేసుకున్న వాళ్లకు అక్కడే రిఫండ్ చేస్తున్నారు.

**మొదటినుంచీ వివాదాలతోనే**

తమిళ స్టార్ విజయ్ సినిమాల విషయంలో వివాదాలు కొత్తేమే కాదు. గత కొన్నేళ్లుగా ఆయన నటించిన సినిమాలన్నీ విడుదలకు ముందు వివాదమవడం, రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీయడం జరిగాయి. 'కావలన్'కు లా అండ్ ఆర్డర్ సమస్య రాగా, 'తుపాకి'పై రాష్ట్రంలో పలు చోట్ల ఆందోళనలు జరిగాయి. 'తలైవా' అయితే రాజకీయంగా దుమారం రేపింది. 'కత్తి'కి శ్రీలంకన్ వివాదం... 'పులి'కి ఫైనాన్స్, డిస్ట్రిబ్యూషన్., 'మెర్సెల్'కు జీఎస్టీ, యానిమల్ వెల్ఫేర్ నుంచి నోటీసులు.. 'సర్కార్'కు రాజకీయ విమర్శలు.. 'మాస్టర్'కు కోవిడ్ దెబ్బ.. 'వారిసు'కి తక్కువ థియేటర్స్ కేటాయించడంపై ఆందోళన.. 'లియో'కు పరిమిత షోలకు మాత్రమే అనుమతి ఇవ్వడం వంటి వాటితో విజయ్ సినిమాలు సర్వత్రా వార్తల్లో నిలిచాయి. ఇప్పుడు 'జన నాయగన్'కు సెన్సార్ సమస్య ఎదురయింది. సీబీఎఫ్‌సీ సూచనల మేరకు మార్పులు చేసినా, బోర్డు సభ్యుల్లో ఒకరి నుంచి అభ్యంతరాలు వ్యక్తమవడంతో ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా ఆపేశారు. ఇది కాస్తా మద్రాసు హైకోర్టుకు చేరింది. జనవరి 9వ తేదీ ఉదయానికి తీర్పు వెల్లడిస్తామని కోర్టు చెప్పింది. దీంతో సినిమాను పూర్తిగా వాయిదా వేశారు.

# దురంధర్‌పై నిషేధం తొలగించండి



కలెక్షన్లలో చరిత్ర సృష్టిస్తోన్న దురంధర్‌పై పశ్చిమాసియాలో నిషేధం విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి నిర్మాతల మండలి లేఖ రాసింది. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ పొందిన ఈ సినిమా భారతీయ సినీ రంగంలోనే అతిపెద్ద హిట్లలో ఒకటిగా నిలిచిందని ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆ లేఖలో పేర్కొంది. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈలోనూ దురంధర్‌పై నిషేధం విధించారు.

ఈ విషయంలో ప్రధాని జోక్యం చేసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చింది. పైన పేర్కొన్న దేశాల్లో దీనిపై నిషేధం విధించడం మా భావ ప్రకటనా స్వేచ్ఛను అణిచివేయడమే.. ఎందుకంటే ఇది ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలోనే అతిపెద్ద హిట్‌గా నిలిచిందని అసోసియేషన్ పేర్కొంది. ఆ గల్ఫ్ దేశాలు మనకు మిత్ర దేశాలే కాబట్టి ఈ చిత్రం విడుదల విషయంలో జోక్యం చేసుకోవాలని మోదీని నిర్మాతల మండలి అభ్యర్థించింది. ఆ దేశాల అధికారులతో చర్చించి భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించేలా నిషేధాన్ని వీలైనంత త్వరగా నిషేధాన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో ప్రధానికి రుణపడి ఉంటామని తెలిపింది.

డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకువచ్చిన దురంధర్ చిత్రం రూ. కోట్లు కొల్లగొడుతోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ. 1,220 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. ఇండియాలో రూ. 831.40 కోట్లు వసూలుచేసింది. భారతీయ చలనచిత్ర చరిత్రలో సింగిల్ లాంగ్వేజ్‌లో మాత్రమే విడుదలై ఈ స్థాయి వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నెలకొల్పింది.

## యశ్ పవర్‌ఫుల్ లుక్

'కేజీయఫ్' చిత్రాల తర్వాత యశ్ నటిస్తోన్న సినిమా 'టాక్సిక్'. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. రాక్ స్టార్ యశ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం చిత్రబృందం సర్‌ప్రైజ్ ఇస్తూ.. యశ్ లుక్‌తో గ్లింప్స్‌ను రిలీజ్ చేసింది. ఇందులో యశ్.. రాయ పాత్రలో నటిస్తున్నట్లు తెలుపుతూ పవర్‌ఫుల్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ వ్యక్తి చాలా ప్రమాదకరం అంటూ పాత్రను పరిచయం చేస్తూ వీడియోను షేర్ చేసింది. అయితే అందులో హింసతో పాటు ఘాటు మసాలా సీన్స్ కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతుండగా అభిమానులు యశ్ లుక్ పోస్టర్‌ను విపరీతంగా షేర్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఈ ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

ఇక ఇందులో యశ్ పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా ఎలిజిబెత్‌గా హ్యూమా ఖురేషీ, గంగ పాత్రలో నయనతార, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇప్పటికే విడుదల చేసిన వీరి ఫస్ట్‌లుక్ పోస్టర్లకు మంచి ఆదరణ లభించింది. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

